17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
గురువారం | 09 మే 2024 | పేజీలు 8

## వైకాపా పాలనలో
# రాష్ట్రం అధోగతి

- పెరిగిన దౌర్జన్యాలు, దురాక్రమణలు.
- ఎన్నికల ప్రచారంలో నందమూరి బాలకృష్ణ

### తెలుగుదేశం పాలనలో ప్రజలు సుభిక్షం.



**లేపాక్షి మేజర్ న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అదోగతి పాలయిందని హిందూపురం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. హిందూపురం రూరల్ మండలంలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా బుధవారం నాడు చౌలూరు,సంతేబిదనూరు, గోళాపురం, కిరికెర, బేవనహళ్లి, కోటిపి, పూలకుంట తదితర గ్రామాల్లో ఎన్డీఏ కూటమి హిందూపురం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి నందమూరి బాలకృష్ణ ప్రచార రథం పై రోడ్ షో నిర్వహించారు.ఈ సందర్భంగా నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ, ఆంధ్ర రాష్ట్రం విడిపోయిన తర్వాత తెలుగుదేశం పార్టీ పాలనలో రాష్ట్ర అభివృద్ధితో పాటు పలు సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు అమలు చేయడం జరిగిందన్నారు. అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలను

మిగతా 2లో

ఎన్నికలకు అతికొద్ది సమయం ముందు ఇతర పార్టీల నుండి వలస వచ్చే స్థానికేతురులను దిగుమతి చేసుకుంటే ఎలా ఉంటుందో గుంతకల్లు నియోజకవర్గంలో పరిస్థితిని చూస్తే అవగతమవుతుంది. పోలింగ్ డేట్ కు నాలుగు రోజుల సమయం కూడా లేని నేపథ్యంలో గుంతకల్లు కూటమి అభ్యర్థి గుమ్మనూరు జయరాం ఇప్పటికీ గుంతకల్లు నియోజకవర్గం పై పట్టు సాధించలేకపోతున్నారు. అందుకు కారణం ఆయన వ్యవహార శైలి.. అభద్రత భావం.. అనుమానపు స్ట్రాటజీ ఫలితంగా తెలుగు తమ్ముళ్లు తీవ్ర అసహనానికి అసంతృప్తికి గురవుతున్నారు.

■ విజయవాడ సెంట్రల్ డెస్క్,:

## గుంతకల్లుపై పట్టు సాధించని
# గుమ్మనూరు...



### స్థానికేతరుల ఎంట్రీతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్న దేశం నాయకులు...

ఓవైపు అధికార వైసిపి అభ్యర్థి ప్రస్తుత ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి తన క్యాడర్ను కాపాడుకుంటూనే మరోసారి గుంతకల్లు నియోజకవర్గం ప్రజలకు మరింత చేరువవుతుంటే.. ప్రజా వ్యతిరేకతను.. చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి మరింత చొప్పించాల్సిన టిడిపి అభ్యర్థి జయరాం ఇంతకింతకు దూరమవుతున్నారు.

#### తెలుగు తమ్ముళ్లకు మింగుడు పడని వ్యవహారం

ప్రజల్లో పెద్దగా పట్టు లేని ముగ్గురు నలుగురు నాయకులను వెంటబెట్టుకుని స్థానికంగా వార్డులు పంచాయతీల్లో పట్టున్న తెలుగుదేశం సీనియర్ కార్యకర్తలను విస్మరిస్తూ.. కోరి మరి దగ్గరికి వెళ్లిన సొంత సామాజిక వర్గ నాయకులను అనుమానిస్తూ.. మరీ చెప్పాలంటే అవమానిస్తూ.. వ్యవహరిస్తున్న తీరు తెలుగు తమ్ముళ్లకు మింగుడు పడని వెలక్కాయగా

04 పేజీలో

- పోలింగ్ తేది సమీపిస్తున్నా టిడిపిలో కానరాని ఐక్యత...
- కూటమి నేతలు దేవుడెరుగు.. సొంత పార్టీలోనే కుమ్ములాటలు...
- అసంతృప్తిలో తెలుగు తమ్ముళ్లు...
- డబ్బు పంపిణీలో స్థానిక నేతలపై కుదరని కాన్ఫిడెన్స్...



## చంద్రబాబుకు రోజులు
# దగ్గర పడ్డాయి

- అమలుకు సా ధ్యం కానీ హామీలతో మేనిఫెస్టో
- ఎన్నికల్లో టీడిపి, జనసేనలకు ఓటమి తప్పదు
- వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మగ్బూల్

**కదిరి, మేజర్ న్యూస్ :** అమలు చేయలేని హామీలతో ప్రజల ముందుకువస్తున్న చంద్రబాబునాయుడికి, టీడీపీకి రోజులు దగ్గర పడ్డాయని వైఎస్ ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మగ్బూల్ అహ్మద్ ఎద్దేవా చేశారు. బుధవారం పట్ట ణంలోని కూరగాయల మార్కెట్ పరిసరాల్లో వైసీపీ శ్రేణులతో కలసి మగ్బూల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా మార్కెట్లోని ప్రతి దుకాణం వద్దకు వెళ్ళి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. మళ్లీ జగనన్నను సియం చేసుకుంటేనే ఆంధ్ర ప్రదేశ్ మంచి భవిష్యత్తు వుంటుంద న్నారు. ప్రతి కుటుంబానికి మంచి జరగాలంటే

02




## కేతిరెడ్డి చేతిలో
# 'ధర్మం' చెర.. 'వరం' వధ

- హద్దులు లేని భూదాహం
- సోలార్ భూములూ..

విజయవాడ సెంట్రల్ డెస్క్..

పట్టు పరిశ్రమగా ఖ్యాతి వహించిన ఆ నియోజకవర్గం ప్రజాప్రతినిధి తీరువల్ల ధర్మం అనే పదం మటుమాయమైపోయింది. ఆయన అధికార భూదాహానికి ఎందరో సొంత భూములకు దూరముగా.. ఆయన మాత్రం వేలాది ఎకరాలకు సామ్రాజ్యాధినేతగా మారిపోయాడు. ప్రభుత్వ, ప్రైవేటు భూములు సైతం ఆయన కన్ను పడిందో అంతే సంగతులు. తమ ఆధీనంలో ఉన్న భూములను సొంత యజమానులు వదులుకోవాల్సిందే. అనుకున్నదే తడవు ఆ భూములన్ని తమ ఖాతాలోకే. ఆ భూములు తమ వశమయ్యేంతవరకు నిద్రపోరు. తమ అనుచరులను నిద్రపోనివ్వరు అనే అపవాదును మూటగట్టుకున్నారు.

- ప్రభుత్వ డీకేటి స్థలాలు సైతం నొక్కుడే..
- గుర్రాల కోటలోను 20 ఎకరాలు కబ్జా..
- గుడ్ మార్నింగ్ మాటున దోపిడీల పర్వం..
- పతిపక్షాలపై దాడులు చేస్తేనే ఇక్కడ ఇంటి పట్టాకు అర్హుడు..
- కంకర ఇసుక మట్టి ఆయన కను సన్నల్లోనే...
- ఐదేళ్లలో ఆ ప్రతినిధి అక్రమార్జన రూ.5000 కోట్లకు పైగానే

భూములే కాదు ఇసుక మట్టి కంకర కావాలంటే ఆయన వద్ద కొనాల్సిందే! అడిగినంత ఇచ్చుకోకపోయినా.. ఆయన ఆదేశాలు ధిక్కరించి మరోవైపు నుంచి తెచ్చుకుంటే మాత్రం విజిలెన్స్ను లేదా అధికారులను పంపించి వాహనాలను సీజ్ చేయడమే కాకుండా ఇష్టారాజ్యంగా పెనాల్టీలు వేస్తుండడంతో ఆయన అడిగినంత ఇచుకొని తమకు కావలసిన మెటీరియల్ను తీసుకెళ్లాల్సిన పరిస్థితి ఈ నియోజకవర్గంలో ఏర్పడింది. అంతేకాదు ఆయన ఒక ప్రైవేటు సైన్యాన్ని తమ గుప్పెట్లో పెట్టుకున్నారు. ఆ సైన్యంలో ఎవరిని ఎక్కడ ఉపయోగించి తాను అనుకున్నది సాధించుకోవాలో ఆయనకు వెన్నతో పెట్టిన విద్య. దేశంలో ఎక్కడైనా అర్హులైన పేదలకు

03



## నిర్లక్ష్యానికి
# నిలువుటద్దం

- రెండేళ్ల క్రితమే హెచ్చరించిన వైనం
- అయినా పట్టించుకోని వైద్యులు సిబ్బంది
- కళ్ళు మూసుకొని విధులు
- పర్యవేక్షించని జిల్లా అధికారులు
- నిర్లక్ష్యం అంచున లెప్రసీ వార్డు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నిర్లక్ష్యానికి నిలువుద్దంగా లెప్రసీ వార్డు మారింది. 2019 లోనే అద్వాన్నంగా మారిన వార్డును మరోచోటికి తరలించమని ఆదేశాలు అందినప్పటికీ కనీస జాగ్రత్తలు పాటించకుండా నిర్లక్ష్యం వహించిన అధికారులు ఎవరూ అనేది తెలియకుండా కళ్ళు మూసుకొని జిల్లా ఉన్నతాధికారులు వ్యవహరించిన తీరుపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఐదు నుంచి పదుల సంఖ్యలో సిబ్బంది అక్కడ విధులు

మిగతా 4లో

## ప్రతీ పోలింగ్ కేంద్రానికి ఒక అదనపు ఒపీఓ ను కేటాయించండి..

### అత్యవసర సమయంలో పోలింగ్ సజావుగా జరగడానికి వీరి అవసరం ఉంది..

### ఎన్నికల ప్రధాన అధికారికి నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ప్రతీ పోలింగ్ కేంద్రానికి అదనంగా మరో ఓపీఓ ను అదనంగా నియమించాలని.. అత్యవసర సమయం లో (వేసవి కాలం) పోలింగ్ అధికారుల ఇతర అవసరాలకోసం రిలీవర్ గా వీరు ఉపయోగ పడతారని ప్రధాన ఎన్నికల అధికారి కి నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కరణం హరికృష్ణ మాగంటి శ్రీనివాస రావు లు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. దాదాపు 48గం.ల సమయం పోలింగ్ విధుల్లో కొనసాగే క్రమంలో వేసవి కాలం,అనారోగ్యం,ఇతర అవసరాల కోసం రిలీవర్ ను కేటాయించాల్సిన అవసరం ఉందన్నారు.అసెంబ్లీ , పార్లమెంట్ కు ఒకే సమయంలో జరగడం ఉద్యోగులకు కొంత వత్తిడి ఉంటుంది అని ఈ క్రమంలో అదనంగా ఒక ఓ.పీ.ఓను కేటాయించి ఎన్నికల పోలింగ్ సక్రమంగా జరగడానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ఎన్నికలు సజావుగా జరిగేందుకు సహకరించాలి

### ఉరవకొండ అర్బన్ సీఐ సురేష్ బాబు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా కృషి చేస్తామని, అందుకు అవసరమైన కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తామని ఉరవకొండ అర్బన్ సీఐ సురేష్ బాబు తెలిపారు. జిల్లా ఎస్పీ అమిత్ బరదర్ ఆదేశాల మేరకు బుధవారం మండల పరిధిలోని సమస్యాత్మక గ్రామాలైన వైరాంపురం, చిన్న కౌకుంట్ల, పెద్ద కౌకుంట్ల లో పోలీసులు ఫుట్ మార్చ్, గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ప్రశాంత వాతావరణం కల్పిస్తామని ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని చెప్పారు. అందరూ ఎన్నికల నియమ నిబంధనలు పాటించాలని కోరారు. ఏవైనా సమస్యలు ఉంటే పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే ఎవరిని ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తీసుకుంటామని, గ్రామస్తులు పోలీసులకు సహకరించాలన్నారు. వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు, ఏపీఎస్పీ బెటాలియన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రబాబుకు రోజులు దగ్గర పడ్డాయి

▸▸ మొదటి పేజీ తరువాయి

వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావా ల్సిన అవసరం వుందని బ్యాలెట్, వైయస్ ఆర్సీపీ మేనిఫెస్టోని అందజేస్తూ ఓటును అడిగారు. వ్యాపారస్తు లతో పాటు వాహన చోదకులు, ఇతర ప్రజ లను కూడా తమ ఓటు ఫ్యానుగుర్తుకు వేసి తనను ఆశీర్వ దించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పట్లో రైత న్నలకు రుణమాఫీ, డ్వాక్రా రుణాల మాఫీ అని చెప్పి అధికారం లోకి వచ్చిన చంద్ర బాబు నాయుడు ఏ ఒక్క హామీని కూడా అమలు చేయకుండా ప్రజలందరినీ మోసం చేశాడన్నారు. ప్రస్తుతం సూపర్ సిక్స్ అంటూ మళ్లీ ఎలాగైనా అధికా రంలోకి రావాలన్న ఉద్దేశ్యంతో నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర బడ్జెట్ కు మించి హామీలతో ప్రజలను మోసంచేసేందుకు పూను కోవడం దుర దృష్టకరమన్నారు. ముఖ్యంగా మేనిఫెస్టోపై మోడీ ఫోటో ముద్రిస్తే కేంద్రం లో బిజెపి, రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి వస్తే తమకు కేంద్రం నుంచి విరివిగా నిధు లు అందే అవకాశం వుందని మేనిఫెస్టోపై మోడీ ఫోటో వేసేం దుకు ప్రయత్నించిన జిత్తులమారి నక్క చంద్రబాబు అన్నారు. అయితే బిజెపి నాయ కులు అందుకు అంగీకరించకపోవడంతో రాష్ట్ర బడ్జెట్ కంటే రెట్టింపు బడ్జెట్తో కూడిన అనవసరమైన హామీలిచ్చేసామోనని ఇప్పుడు చంద్రబాబు నెత్తీనోరు కొట్టుకోవడం హాస్యాస్పదం అన్నారు. తప్పుడు హామీలతో ప్రజాలను మోసం చేయాలనుకునే రోజులు పోయాయనని టీడిపికి పరాభవం తప్పదన్నారు. 13వ తేదీన జరిగే పోలింగ్లో రాష్ట్ర వ్యాప్తంగా వైయస్ఆర్సీపీ ప్రభం జనం కొనసాగబో తోందని రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ దుకాణం మూసి వేయడం ఖాయమని ఎమ్మెల్యే అభ్యర్థి బి.యస్. మక్బూల్ తన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కదిరి మున్సిపాలిటీ వైస్ చైర్మెన్ అజ్జుకుంట రాజశేఖర్రెడ్డి, కౌన్సిలర్లు ఇస్మాయిల్, నౌషాద్, ఓంప్రకాశ్, పట్టణ వైయస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకోండి : ఎస్ఐ శివ

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఎర్రగుడి గ్రామంలో సాధారణ ఎన్నికల్లో భాగంగా బుధవారం ఎస్సై శివ గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించారు. అనంతరం గ్రామ ప్రజలతో మాట్లాడుతూ మే 13న జరిగే ఎన్నికలలో ప్రజలు ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఎన్నికల సంఘం నిబంధనలు పాటించాలని గొడవలకు దిగకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా సహకరించాలని సూచించారు. ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శివ, హెడ్ కానిస్టేబుల్ బాల నరసింహులు ప్రజలు పాల్గొన్నారు.



## వైకాపా పాలనలో రాష్ట్రం అధోగతి

▸▸ మొదటి పేజీ తరువాయి

అమలు చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. 2019 ఎన్నికల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డి ఒక్క ఛాన్స్ అని ప్రజలను బురిడీ కొట్టించి ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత రాష్ట్ర అభివృద్ధి మరచారన్నారు. అభివృద్ధిలో రాష్ట్రం 20 సంవత్సరాల వెనక్కు వెళ్లిందని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని పునర్ నిర్మించుకునేందుకు నారా చంద్రబాబు నాయుడుకు ముఖ్యమంత్రిగా అవకాశం ఇవ్వాలని బాలకృష్ణ ప్రజలను కోరారు. రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల దౌర్జన్యాలు, దురాక్రమణలు అధికమయ్యాయన్నారు. రాష్ట్రంలో పెత్తందారీ వ్యవస్థ నడుస్తోందన్నారు. విలువైన భూముల్ని వైకాపా నాయకులు దౌర్జన్యంగా స్వాధీనం చేసుకోవడం జరుగుతోందన్నారు. ప్రజలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల దౌర్జన్యాలను ఓ కంట చూస్తున్నారని బాలకృష్ణ పేర్కొన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి రాక్షస పాలనకు ప్రజలు చరమగీతం పాడేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ పాలనలోనే రాష్ట్రం సుభిక్షంగా ఉందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు అదుపులో ఉండే వన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేయడం జరిగిందన్నారు. అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో నిత్యావసరాల ధరలు ఆకాశాన్ని అంటాయన్నారు. మధ్యతరగతి ప్రజలు రాష్ట్రంలో జీవనం కొనసాగించేందుకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. చిన్న, సన్న కారు రైతులు వ్యవసాయాన్ని వదిలి పట్టణ ప్రాంతాలకు వలస వెళ్లారని నందమూరి బాలకృష్ణ ఆందోళన వ్యక్తం చేశారు. తెలుగుదేశం పాలనలో ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారని, ఆ స్థితిని ప్రజలు పొందేందుకు తెలుగుదేశం పార్టీని ఆదరించాలని ఆయన పేర్కొన్నారు. ఈనెల 13న జరగనున్న ఎన్నికల్లో నందమూరి బాలకృష్ణ అయిన తనకు, ఎంపీ అభ్యర్థి పార్థసారథికి ఓట్లు వేసి గెలిపించాలని ఆయన ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వందలాదిగా తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



## ఏపీఎల్ రైజింగ్ స్టార్స్..

### ప్రతిభ కలిగి గుర్తింపులేని క్రికెటర్లకు ఏసీఏ చక్కటి అవకాశం..

### ఏపీఎల్ వేలంలో అర్హత సాధించని వారు ఈ వేదిక ఎంతో ఉపయోగం

### నేటి నుంచి పేర్లు నమోదు చేసుకోవచ్చు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ప్రతిభ కలిగి గుర్తింపులేని క్రికెటర్లకు ఏపీఎల్ రైజింగ్ స్టార్స్ పేరుతో ఏసీఏ చక్కటి వేదిక కల్పిస్తోందని, వీటిని ప్లేయర్లు సద్వినియోగం చేసుకోవాలని క్రికెట్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి మధు ఆచారిసూచించారు. ప్రతిభ చూపిన 12 మందికి ఏపీఎల్ ఆడే అవకాశం ఉంటుందన్నారు.ఏపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ ఏపీఎల్ రైజింగ్ స్టార్స్ను ప్రకటించడం గర్వంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ విడుదల చేసిన వేలం అర్హత జాబితాలో లేని ఆటగాళ్లకు ట్రయల్స్లో పాల్గొనడానికి, ఏపీఎల్ లో స్థానం సంపాదించడానికి ఈ వేదిక ద్వారా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు.

### ఈ నెల 10న మూడు ప్రాంతాల్లో ట్రయల్స్..

ఏపీఎల్ రైజింగ్ స్టార్స్ కోసం ట్రయల్స్ మే 10న మూడు వేర్వేరు ప్రదేశాలలో జరుగుతాయి. వైజాగ్ లోని– డాక్టర్ వైఎస్సార్ ఏసీఏ – వీడీసీఏ క్రికెట్ స్టేడియం బి గ్రౌండ్, గుంటూరు జిల్లా మంగళగిరిలోని ఏసీఏ అంతర్జాతీయ స్టేడియం, అదేవిధంగా కడప నగరంలోని వైఎస్ఆర్ఆర్ ఏసీఏ స్టేడియంలలో ట్రయల్స్ జరగనున్నాయి. 10వ తేదీన ట్రయల్స్ కోసం ప్లేయర్లు రెండు వేర్వేరు సమయంలో స్లాట్లను ఎంచుకోవచ్చు. ఇందులో భాగంగా ఉదయం 6:00 నుండి 10:00 వరకు, మధ్యాహ్నం 2:30 నుండి సాయంత్రం 6:30 వరకుఉంటుంది.

### అర్హతా ప్రమాణాలు:

ఆటగాళ్ళు తప్పనిసరిగా ఆంధ్రప్రదేశ్ కు చెందిన వారై ఉండాలి. క్రీడాకారుల వయస్సు 18 నుంచి 28 మధ్య ఉండాలి. గత ఏడాది క్రీడాకారులు ఏ ఇతర రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించి ఉండకూడదు.రిజిస్ట్రేషన్ 9వ తేదీ సాయంత్రం 6:00 గంటల వరకు ప్లేయర్ ఈ లింక్ http://15.206.63.242/AC/player Open Registration/form/ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని క్రికెట్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి మధు ఆచారి వెల్లడించారు.

## వాహనాలు తనిఖీ చేసిన అధికారులు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** అధికారుల ఆదేశాలు మేరకు సాదారణ ఎన్నికలు –2024 నిర్వహణలో భాగంగా, బుధవారం మండలంలోని ఎఫ్ఎస్టి వారి అధ్వర్యంలో నరసాపురం నుండి రాయదుర్గం, విరుపా పల్లి నుండి కళ్యాణదుర్గం చెక్ పోస్ట్ దగ్గర వాహనాలను తనిఖీ లు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో/ ఎంసిసి అధికారి సుబ్బ రాజు, వీడియో గ్రాఫర్ సత్యనారాయణ పాల్గొనడం జరిగినది.



## పాలిసెట్ 92.66 శాతం ఉత్తీర్ణత




**గుత్తి, మేజర్ న్యూస్ :** పట్టణ సమీపంలోని గేట్స్ ఇంజనీరింగ్ కళాశాలో నిర్వహించిన ఉచిత పాలిసెట్ కోచింగ్ నందు శిక్షణ పొందిన 92.66 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ఎండి రఘునాథ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆధికారికంగా పాలిసెట్ పరిక్షల నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. కాగా పాలిసెట్ పరిక్షలకు సుమారు 150 మంది విద్యార్థులు కళాశాలలో మా అధ్యాపకులచే ఉచితం గా శిక్షణ పొందారు. ఇందులో 138 మంది మంచి ర్యాంకులు సాధించడం ఎంతో గర్వంగా ఉందని అయన అన్నారు. అంతేకాకుండా పాలిసెట్ కౌన్సిలింగ్ మరియు దీనికి సంబంధించిన అంశాలపై విద్యార్థులు మరియు తల్లిదండ్రులు కళాశాలలో సంప్రదించి తెలుసుకోగలరని కోరారు.

## 2023 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ఓటు వినియోగం

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న 187మంది ఉద్యోగులు బుధవారం తమ పోస్టల్ బ్యాలెట్ ఓటు వినియోగించుకున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి కేతన్ గార్గ్ తెలిపారు. ఉరవకొండ అసెంబ్లీ నియోజకవర్గం సంబంధించి పోస్టల్ బ్యాలెట్స్, హెూమ్ ఓటింగ్, ఓటర్ గైడ్ ఇన్ఫర్మేషన్ బుక్స్, ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్స్ తదితర అంశాల కు సంబంధించి పలు విషయాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెల్లడించారు. నిన్నటికి 2023 మంది ఉద్యోగులు తమ పోస్టల్ బ్యాలెట్ ఓటును వినియోగించుకున్నట్లు చెప్పారు. అదేవిధంగా 2,21,616 ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్స్ ఎన్నికల సిబ్బంది పంపిణీ చేసినట్లు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు

### పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ లోకి ఆహ్వానించిన వై. నిఖిల్ నాథ్ రెడ్డి



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు భారీగా కొనసాగుతున్నాయి. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో మండల పరిధిలోని మూలగిరిపల్లికి చెందిన పలు కుటుంబాలు, అదేవిధంగా వెంకటాంపల్లి తాండ కు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీ యువ నేత వై. నిఖిల్ నాథ్ రెడ్డి పార్టీ కండువా కప్పి వారిని కాంగ్రెస్ లోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల నాయకత్వంపై ఉన్న విశ్వాసంతో పార్టీలోకి చేరినట్లు తెలిపారు. ఇండియా కూటమి పార్లమెంట్, అసెంబ్లీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కృషి చేస్తామని వారు వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఉరవకొండ ఎమ్మెల్యే అభ్యర్థి వై. మధుసూదన్ రెడ్డి, తాను అన్ని విధాలుగా అండగా ఉంటామని యువ నేత వై. నిఖిల్ నాథ్ రెడ్డి వారికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి సోనియా శీన తదితరులు పాల్గొన్నారు.

# కేతిరెడ్డి చేతిలో 'ధర్మం' చెర.. 'వరం' వధ

▸▸ మొదటి పేజీ తరువాయి

ఇంటి పట్టాలు ఇవ్వడం చూస్తుంటాం. ఇక్కడ మాత్రం ప్రతిపక్షాలపై దాడులు దౌర్జన్యాలు చేస్తేనే ఇక్కడ ఇంటి పట్టాకు నిజమైన అర్హత. దాడి చేసిన వారు ఏ జిల్లా అయినా ఏ ప్రాంతమైన సరే దాడి చేస్తే ఇక్కడ ఇంటి పట్టా పొందవచ్చు. ఇది ఇక్కడ ప్రజాప్రతినిధి రాసుకున్న కేతిరెడ్డి రాజ్యాంగం . ప్రజా ప్రతినిధి ఆ నియోజకవర్గాన్ని అవినీతి భూదంద భూ దోపిడీ మార్చేసి దాదాపు 5వేల కోట్ల రూపాయలు దండుకుంటున్నారన్న ఆరోపణలు నియోజకవర్గ వ్యాప్తంగా వ్యక్తం అవుతున్నాయి.

## సోలార్ ప్లాంట్ పేరుతో భూమాయ..

మండలంలోని గరుడంపల్లి వద్ద గత ప్రభుత్వంలో 2015లో 20 మెగావాట్ల సోలార్ ప్లాంట్ కోసం 106 ఎకరాలు సేకరించారు. ఆ సమయంలో ప్రతిపక్షంలో ఉన్న ఈ ప్రజా ప్రతినిధి అమాయకుల నుంచి కారు చౌకగా భూములు కొట్టేశారని టిడిపి ప్రభుత్వం పై విరుచుకుపడ్డారు. అధికారం లేదు రాగానే రైతులకు న్యాయం చేస్తానని నమ్మబలికారు. సోలార్ ప్లాంట్ ఏర్పాటు ఆలస్యం కావడంతో ప్రభుత్వం కూడా మారిపోయింది. సోలార్ ప్లాంట్ కోసం భూములు పోగొట్టుకున్న రైతులు మాత్రం ప్రభుత్వ మారింది కదా ప్లాంట్ అయిన వస్తుంది లేదా మన భూములు వెనక్కి వస్తాయని భావించారు. అయితే సులార్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడానికి ఒప్పందం కుదుర్చుకున్న ముత్తుస్వామి పవర్ లిమిటెడ్ కంపెనీని బెదిరించి తన ప్రధాన అనుచరుడు పేరిట ఎకరా పది లక్షలకు కొనుగోలు చేసినట్లు రిజిస్ట్రేషన్ చేయించు కున్నారు. తర్వాత తమ కుటుంబ సభ్యుల పేరుతో సూర్య ఆగ్రో కంపెనీని ఏర్పాటు చేసుకుని తర్వాత ఆ భూమిని అంతా తిరిగి తన కంపెనీ పేరిట రాయించుకున్నారు. ప్రస్తుతం ఆ భూమి సుమారు కోటి రూపాయలు పైగా ధర పలుకుతుంది. ఈ ప్రజా ప్రతినిధి వల్ల రైతులకు తీవ్ర అన్యాయం జరగగా కంపెనీ కూడా ఏర్పాటు చేయకపోవడంతో తమ పిల్లల ఉద్యోగ భృతి కూడా పోగొట్టుకున్న వారయ్యారు.

## కొండను కొల్లగొట్టి గుర్రాల కోటగా మార్చేసి..

చెరువుకి ఆనుకొని ఉన్న కొండను సైతం కొల్లగొట్టి దాదాపు 50 ఎకరాలు నయానో భయానో తమ ఖాతాలో వేసుకున్న ఘనుడు ఆ ప్రజా ప్రతినిధి. ప్రస్తుతము గుర్రాల కోటలో సర్వే నెంబర్ 904 905 908 99లో 45.47 ఎకరాలు ఆ ప్రజా ప్రతినిధి స్వాధీనంలో ఉండగా అందులో 20 ఎకరాలు ప్రభుత్వ భూమిని కొల్లగొట్టినట్లు



తెలుస్తోంది. మిగిలిన 25.47 ఎకరాలు కూడా కొందరిని బెదిరించి రూ.లక్ష లేదా రూ. రెండు లక్షలకు రాయించుకున్నట్లు ఆ ప్రాంతవాసులు గగ్గోలు పెడుతున్నారు. ఇందులో ఎనిమిది ఎకరాలు ఆ ప్రజా ప్రతినిధి తమ్ముడి భార్య వసుమతి పిత్రా ర్జితంగా వచ్చినట్లు రికార్డుల్లో పొందుపరిచారు. కర్నూలు జిల్లాకు చెందిన వసుమతికి పిత్రార్జితం ఎలా వస్తుందనేది అంతుబట్టని ప్రశ్న గా మిగిలిపోతోంది.

## భూ ధందాలకు కలిసొచ్చిన గుడ్ మార్నింగ్...

ఈ ప్రతినిధి గుడ్ మార్నింగ్ నిర్వహిస్తూ సమస్యల పరిష్కారానికి షో ఇస్తుంటారు. ఇది నాణా నికి ఒకవైపు మాత్రమే మరోవైపు ఆయనలో అపరిచితుడు బయటికి వస్తాడు. గుడ్ మార్నింగ్ మాటున ఎక్కడెక్కడ ఖాళీ స్థలాలు భూములు ఉన్నాయో తెలుసుకుంటాడని ఆరోపణలు ఉన్నాయి. సాయంత్రానికల్లా తనకు నచ్చిన ఆ భూములు స్థలాలు తన చేతిలోకి పడే వరకు ఆయన నిద్రపోడు, తమ అనుచరులను నిద్రపోనివ్వడనే అపవాదునుమూటగట్టుకున్నారు.

## ఇసుక మట్టి కంకర ఏదైనా అక్కడి నుంచి కొనాల్సిందే...

ప్రతి నిరుపేద నుంచి కోటీశ్వరుని వరకు ఇల్లు కట్టుకోవాలంటే కచ్చితంగా ఇసుక కంకర మట్టి తప్పనిసరి. ఇది ఆ ప్రజాప్రతినిధికి కల్పతరువుగా మారింది. ఇందులో ఏది కొనాలన్నా అది తరలించేందుకు ఏ వాహనం వాడాలన్న ఆయన అనుమతి తప్పనిసరి. అడిగినంత ధర చెల్లించి వారిచ్చినంత మెటీరియల్ తీసుకుపోవాల్సిందే. తక్కువ ఎక్కువ అనే మాట రాకూడదు అలా వచ్చిందంటే వారికి సొంత ఇంటి కల కలగానే మారిపోకు తప్పదు. ఇలా కొండ గుట్టలను సైతం కరిగించేసి కోట్లాది రూపాయలు నిమ్మలంగా దోచేశారన్న ఆరోపణలు నియోజకవర్గ వ్యాప్తంగా వినిపిస్తున్నాయి.

## ప్రతిపక్షాలపై దాడులు చేస్తేనే ఇక్కడ ఇంటి పట్టాకు అర్హుడట...

ఈ నియోజకవర్గంలో పేదలు ఇంటి పట్టా పొందాలంటే విచిత్రమైన అర్హతను ప్రవేశపెట్టారంటూ ఇప్పటికీ పలువురు చర్చించుకుంటూ ఉంటారు. ఆ అర్హత ఏంటంటే ప్రతిపక్షాలపై దాడులు దౌర్జన్యాలు దిగి తీవ్రంగా రక్త గాయాలు వచ్చేలా కొడితేనే ఇంటి పట్టాకు అర్హత సాధించిన వారవుతారు. అలాంటివారు ఏ ప్రాంతంలో వాసులైనా సరే అలా కొట్టేసి ఇలా పట్టా పుచ్చుకోవచ్చు. కొందరు మాత్రం ఇదేమి అర్హతరా స్వామి! అంటూ ముక్కున వేలేసుకునే పరిస్థితి ఈ ప్రాంతంలో ఏర్పడింది. దీంతో పుట్టపర్తికి వెళ్లే ప్రధాన రోడ్డు ఇరువైపులా సెంటు రూ.పదిలక్షలు విలువచేసే భూము లన్ని అలా తమ అనుచరుల చేతుల్లోకి వెళ్లిపోవడంతో ఎవరు ఏమి అనని పరిస్థితి ఇక్కడ ఏర్పడింది.

## ద్వితీయ శ్రేణి నాయకుల సైతం అదే దారిలో...

తమ అధినాయకుడే దందాలకు పాల్పడుతుంటే మనమేం తక్కువ అంటూ ఆయన అనుచరులు కూడా అదే దారిలో పయనిస్తూ ప్రభుత్వ డీకేట్ ప్రైవేటు భూములను సైతం సామ దాన దండోపాయాలను ఉపయోగించి వసం చేసుకున్నారు. ప్రధానంగా ముదిగుబ్బ ధర్మవరం బత్తలపల్లి మండలాల్లో ఆయన అనుచరుల భూ దోపిడీకి అంతే లేకుండా పోతోంది. ముదిగుబ్బలో ఇండోర్ స్టేడియానికి కేటాయించిన స్థలాన్ని కూడా కబ్జా చేయగా ప్రభుత్వ అవసరాల కోసం కేటాయించిన భూములను సైతం యదేచ్చగా ప్లాట్లు వేసి అమ్మకాలు జరిపి కోట్లకు పడగలెత్తారు. బత్తలపల్లి లోని బస్టాండ్ ఆవరణ స్థలాన్ని కూడా కబ్జా చేసి జేబులు నింపు కున్నారు. అక్కడ ఏకంగా అధికార పార్టీ నాయకుని చేతిలో ఉన్న భూమిని సైతం లాక్కుని తమ అనుచరుల పేరుతో రిజిస్టర్ చేయించుకోవడంతో ఆ నాయకుడు ఇటీవలే ఆ పార్టీకి గుడ్ బై చెప్పి బిజెపి పంచన చేరారు. ముస్లిమ్ల కోసం దాదాపు మూడు ఎకరాలు కేటాయించగా ఆ ప్రజా ప్రతినిధి అనుచరుడు కాజేసి పాసుపుస్తకాలు సైతం సృష్టించుకున్నారు. ఇలాంటి ఆక్రమణలు నియోజకవర్గంలో లెక్కలేనన్ని ఉన్నాయి.

## ప్రభుత్వానికి కళ్ళు కప్పి వేలాది ఎకరాల్లో వెంచర్లు..

అధికారం ఉందన్న సాకుతో ప్రభుత్వానికి కళ్ళు కప్పి వేలాది ఎకరాల్లో వెంచర్లు వేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం కొనసాగించారు. తమ అనుచరుల ద్వారా రియల్ ఎస్టేట్ నిర్వహిస్తూ ఎకరాకు ఇంత చొప్పున కమిషన్లు దండుకుంటూ ప్రభుత్వానికి భారీ నష్టం కలిగిస్తున్న దాఖలాలు ఎన్నో ఉన్నాయి. ఎవరైనా భూములు కొనాలన్నా అమ్మాలన్న కమిషన్లు ఇచ్చు కోవాల్సిందే. లేదంటే రిజిస్టర్ కార్యాలయంలో రెడ్ మార్క్ పడుతుంది. దీంతో అడిగినంత కమిషన్ ఇచ్చుకొని తమ వ్యాపార కార్యకలాపాలు కొనసాగించుకోవాల్సిన పరిస్థితి కూడా ఇక్కడ లేకపోలేదు. ఈ విధంగా పట్టు పరిశ్రమకు ఖ్యాతి వహించిన నియోజకవర్గం ధర్మం చెరకు వరం వదకు గురైంది.



## అనారోగ్య బాధితుడికి ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్యే నాయక్ ఆర్థిక సాయం

శెట్టూరు, మేజర్ న్యూస్ : అనారోగ్య బాధితుడికి ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ ఆర్థిక సాయం చేశారు. వివరాల్లోకి వెళ్తే శెట్టూరు మండలం బసంపల్లి గ్రామానికి చెందిన ఊలెప్ప మరియు చిట్టెమ్మ దంపతులు కూలి పనులు చేసుకుంటూ జీవనం కొనసాగించేవారు. దురదృష్టవశాత్తు 4నెలల కిందట గుండెకు ఆపరేషన్ అయింది. గుండె జబ్బుతో కోలుకున్నామనే ఆనందం మరువకనే క్యాన్సర్ ఉందని డాక్టర్లు సూచించారు. అనంతపురంలో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో దగ్గరలో ఓ చిన్న అద్దె ఇంట్లో ఉంటూ చికిత్స చేయించుకుంటున్నారు. వీరు అద్దె కట్టలేక, చికిత్స చేయించుకోవడానికి డబ్బులు లేక స్వగ్రామానికి వచ్చేశారు. బసంపల్లి గ్రామ యువకుల ద్వారా ఊలెప్ప భార్య చిట్టెమ్మ ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ ను సంప్రదించగా ఇంటికి కావలసిన రూ.7వేలు నిత్యావసర సరుకులతో పాటు రూ.18,000ల చెక్ ను బాధిత కుటుంబానికి అందించారు. ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ బృందానికి గ్రామ ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు రామిరెడ్డి, ట్రస్ట్ సభ్యులు లోకేష్, తిప్పేస్వామి, మహలింగ, అచ్యు ప్రసాద్ పాల్గొన్నారు.

**Format C-1**

(for candidate to publish in Newspapers, TV)

**Declaration about criminal cases:**

(As per judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **M.VEERANJANEYULU, S/O M.VENKATAPPA**
C.Bandameedapalli Village, Singanamala Mandal,
Ananthapuramu District.

Name of Political party : **YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY.(YSRCP)**

Name of Election : **To the Legislative Assembly of Andhra Pradesh State-2024**

Name of constituency : **152-Singanamala Assembly Constituency.**

I, **M.VEERANJANEYULU** (name of candidate), A candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

| S. No. | (A) Pending criminal cases | | | (B)Details about cases of conviction for criminal offences | |
|---|---|---|---|---|---|
| | Name of Court | Case No. and Status of Case | Section(s) of Acts concerned and brief description of offences(s) | Name of Court & date(s) of order(s) | Description of offence(s) & punishment imposed |
| | CC. No. 1702/2022 Judicial special Mobile Court Anantapuram | FIR No 67/2021 Bukkaraya samudram UPS. Appearance, charges not framed | Section 406 deals with criminal Breach of trust Section 420 deals with cheating and dishonestly including delivery of property. R/w Section 34 deals with common intention | NOT APPLICABLE | NOT APPLICABLE |

**sd/- M.VEERANJANEYULU**

## రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో 60మంది భారతీయ జనతా పార్టీలో చేరిక



**బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బుధవారం ఎరడికెర గ్రామం నందు నరేంద్ర మోడీ నాయకత్వం మెచ్చి భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు నచ్చి రాయదుర్గం ఎమ్మెల్యే భారతీయ జనతా పార్టీ నాయకులు కాపు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో గ్రామం నందు 60 మంది కార్యకర్తలు భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ నీటి సంఘం అధ్యక్షుడు మాజీ కోఆప్షన్ సభ్యులు వైసీపీ నాయకులు డాక్టర్ పి వీరేంద్ర గౌడ్ మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం కేంద్రంలో నరేంద్ర మోడీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అమలు చేశారని మోడీ నాయకత్వంలో భారతదేశం అత్యంత శక్తివంతమైన దేశంగా తయారయిందని, 2047వ సంవత్సరానికి భారత్ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తయారు చేస్తారని ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం బిజెపి అసెంబ్లీ కన్వీనర్ ముప్పూరి దేవరాజు, కో కన్వీనర్ కే గంగాధర్, సీనియర్ నాయకులు చెక్కా సుబ్రహ్మణ్యం, స్టేట్ కౌన్సిల్ నెంబర్ వై నరసింహమూర్తి యాదవ్, కళ్యాణదుర్గం పట్టణ అధ్యక్షులు కే రామకృష్ణ, రూరల్ మండల అధ్యక్షుడు కే సుధాకర్, బ్రహ్మసముద్రం, బిజెపి నాయకులు దండు, కరేగౌడ్ తిమ్మాపురం రవి, ఎం శ్రీనివాసులు, భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## షాడో చేతుల్లో ఈర లక్కప్ప..!!



### రిజర్వ్ నియోజకవర్గంలో వైసీపీ రివర్స్ గేమ్...

- గెలిపించుకుంటే అధికారం అంతా వారి చేతుల్లోనే..
- పేరుకే ఉపాధి కూలీ..
- సింపతి కలిసొచ్చి గెలిస్తే అనుభవించే హక్కు వారిదేనటా!!

**అమరావతి, మేజర్ న్యూస్:** ఉమ్మడి అనంతపురం జిల్లాలో అత్యంత కీలకమైన రిజర్వ్ నియోజకవర్గం మడకశిర. ఇక్కడ త్రిముఖ పోటీ నెలకొన్న నేపథ్యంలో ఉపాధి హామీ కూలీని ఎమ్మెల్యే చేయాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈరలక్కప్పకు అవకాశం కల్పించారు. ఇదంతా రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపిన సంఘటన. ఇది కేవలం ఒకవైపు మాత్రమే మరోవైపు చూస్తే అందుకు భిన్నంగా వ్యవహారం కొనసాగుతోంది. ప్రధానంగా ఆయన కేవలం నామమాత్రపు షాడో అభ్యర్థి మాత్రమే. అధికారం మొత్తం వేరే వారు అనుభవిస్తారని ఇప్పటికే నియోజకవర్గంలో పెద్ద ఎత్తున చర్చ కొనసాగుతోంది. ఇతను పూర్తిగా ఆ షాడో నేతలకు రబ్బర్ స్టాంప్ అంటూ పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. మొత్తం వ్యవహారాన్ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఉన్నత శ్రేణి వర్గాల వారు చక్రం తిప్పుతారంటూ విమర్శలు వినిపిస్తున్నాయి. వారి కనుసన్నలలోనే మొత్తం వ్యవహారాన్ని చక్కబెడుతూ ముందుకు నడిపిస్తున్నారు. ఇందులో ఎలాంటి అనుమానం లేకుండా మొత్తం వ్యవహారాన్ని చక్కదిద్దే పనిలో ఆ పార్టీకి చెందిన పలువురు సీనియర్ నాయకులు పావులు కదుపుతున్నారంటూ భారీ ఎత్తున విమర్శలు వినిపిస్తున్నాయి. కనీసం ఎలాంటి అధికారాలు కూడా ఆయనకు లేకుండా చేసి మొత్తం తామే నడిపిస్తూ ఇప్పటికే నియోజకవర్గం ప్రజల నోళ్లల్లో నానుతున్నారు. మరి ఇలాంటి ధోరణిని రాజకీయ చైతన్యం కలిగిన మడకశిర నియోజకవర్గం ప్రజలు ఏ విధంగా రిసీవ్ చేసుకుంటారో వేచి చూడాలి.

## నిర్లక్ష్యానికి నిలువుటద్దం

మొదటి పేజీ తరువాయి




నిర్వహిస్తున్నారని వారి వ్యవహారమంతా కేవలం చుట్టపు చూపుగా వ్యవహరిం చడం తప్ప వారు చేసిందేమీ లేదని అంటున్నారు. దీనికి ప్రధాన కారణం అక్కడ ఉన్న రోగులకు అందిస్తున్న వైద్యం అంత ప్రాధాన్యత కలిగినది కాదని కేవలం వారికి మందులు మాత్రమే ఇస్తున్నట్లు తెలిసింది. సాధారణంగా పదుల సంఖ్యలో ఉద్యోగులను నియమించే అంశానికి సంబంధించి తప్పనిసరిగా శస్త్ర చికిత్సలు ఇతర వ్యవహారాలు జరుగుతుంటే ఆ సమయంలో మాత్రమే అక్కడ ఉద్యోగులను నియమించాల్సి ఉంది. అయితే మూడు షిఫ్టులకు ముగ్గురు నర్సులను కేటాయిం చడం వారు కనీస విధులు కూడా నిర్వహించకుండా వ్యవహరిస్తుండడం పై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

### కొరవడిన ఉన్నతాధికారుల పర్యవేక్షణ

నగరంలోని నడిబొడ్డులో ఉన్న లెప్రసి వార్డు అటు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి ఇటు జిల్లా కేంద్రానికి చెందిన వైద్య ఆరోగ్యశాఖ అధికారికి, అటు జిల్లా లెప్రసీ అధికారికి పూర్తిస్థాయిలో అందుబాటులో ఉన్నచోట లెప్రసీ వార్డు ఉన్నప్పటికీ కనీస పర్యవేక్షణ లేకుండా కేవలం దానిని పూర్తిగా గాలికి వదిలేసిన వైనంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఉన్నతాధికారులు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు పూర్తిగా కనులు మూసుకొని వ్యవహరించారా లేక మామూళ్ల మత్తులో అవినీతి వ్యవహారంతో దానిపై పూర్తిగా పర్యవేక్షణను మరిచిపోయారా అనే అనుమానం లేకపోలేదు. ఇందుకు సంబంధించి రోగులే లేని చోట పెద్ద సంఖ్యలో ఉద్యోగులను ఎలా నియమించారు? వారి నియామకంలో చక్రం తిప్పిన వారెవరు అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. వారి వెనుక ఉండి ఈ కార్యకలాపాలను నిర్వహించిన ఆ వ్యక్తి ఎవరు అని ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఈ వ్యవహారం ఇటీవల సూర్య దినపత్రిక కథనంతో వెలుగులోకి వచ్చిన ఇప్పటివరకు అధికారులు ఎవరూ అటువైపు కన్నెత్తి కూడా చూడకపోవడం పై భిన్న స్వరాలు వినిపిస్తున్నాయి. దీనికి ప్రధాన కారణం అక్కడ పనిచేసే ఉద్యోగులు కనీసంగా కూడా విధులు నిర్వహించలేదని కేవలం చుట్టపు చూపుగా మాత్రమే అక్కడికి వచ్చి వెళ్తున్నారని పెచ్చులూడిన సంగతిని కూడా ఎవరికి తెలియకుండా గుట్టుచపడు కాకుండా చేసేందుకు వారు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారని అనేక ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

### నిద్రావస్థకు కారకులెవరు..?

జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ వంటి ఉన్నతాధికారులు ఉన్న కేంద్రంలోని లెప్రసీ వార్డు పరిస్థితి ఇంత దయనీయంగా ఉంటే జిల్లా ఉన్నతాధికారులు ఇంత మొద్దు నిద్ర వ్యవహరించడానికి ప్రధాన కారకులు ఎవరు అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో నిత్యం అప్రమత్తంగా ఉండాల్సిన అధికారులు ఇంత ముద్దు నిద్రలో ఉండడానికి అసలు కారకులెవరు అనే అంశానికి సంబంధించి పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇందులో బలమైన వ్యక్తులు వెనుక ఉండి మొత్తం వ్యవహారాన్ని చెక్కబెడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. పెద్ద సంఖ్యలో ఉద్యోగులను అక్కడ నియమించడం వారు కనీసమైన విధులు కూడా నిర్వహించకుండా ఇష్ట రాజ్యంగా వ్యవహారం కొనసాగించడం పై పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో ఇక్కడ ఉన్న కేంద్రాన్ని మార్చమని హెచ్చరించిన ఎందుకు నిర్లక్ష్యం చేశారని అంశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖకు సంబంధించిన అధికారులపై పలు ఆరోపణలు బలంగా ఉన్నాయి. ఈ అంశానికి సంబంధించి మరిన్ని కథనాలు మీ ముందుకు వస్తాయి.





## చేతకాని మాటలు మాట్లాడే వాడే డేరా బాబా

### ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షోలో అమిలినేని

**అనంతపురం, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా బ్రహ్మసముద్రం మండలం ఎస్ కోనాపురం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో నిర్వహించారు. ఎన్నికల ప్రచారానికి వచ్చిన కళ్యాణదుర్గం తెలుగుదేశం, జనసేన, బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబుకు టీడీపీ సీనియర్ నాయకులు, మహిళలు, గ్రామస్థులు పూలవర్షం కురిపించి ఘజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమిలినేని మాట్లాడుతూ మనం ఉండటానికి మన అవసరం కోసం తాత్కాలిక షెడ్డు వేసుకుంటే దాన్ని డేరా అంటారా, అసలు డేరా నీ దగ్గరే ఉంది, తెలుగుదేశం పార్టీ ఇచ్చిన డబ్బులు మిగిల్చుకున్న సొమ్ముతోనే నువ్వు వేసుకున్న డేరా అని ప్రజలే చెప్పుకుంటున్నారు. నువ్వు ఉన్న కాలనీకి ఉమా నగర్ అని పెట్టుకున్నావు అది లింగాయత్ లకు చెందిన భూమిలో లే అవుట్ వేసి రైతులను మోసం చేసి సంపాదించావ్ అసలు బసవేశ్వర్ నగర్ గా పెట్టాల్సింది, సొసైటీలను మోసం చేసిన చరిత్ర మాది కాదు. ఇలాంటి మాటలు మాట్లాడటం సరి కాదని, నీతి నిజాయితీగా పనిచేసి ప్రజల నుంచి మంచి వ్యక్తిగా గుర్తింపు తెచ్చుకుంటానన్నారు. బీటీపీ కాలువ పూర్తి చేసి సాగు, తాగు నీరు అందిస్తా.. వైసీపీ మేనిఫెస్టోలో బొమ్మలు తప్ప అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఒక్కటి కూడా లేవని, అదే టీడీపీ మేనిఫెస్టోలో ప్రతి వర్గానికి అవసరమైన పథకాలు, సంక్షేమ పథకాలు పొందుపరిచామని, దాంతో పాటు 12 అంశాలతో ఈ ప్రాంత అభివృద్ధికి మేనిఫెస్టో కూడా ఇచ్చామన్నారు. బ్రహ్మసముద్రం మండలానికి తాగు, సాగు నీరు అందించి ప్రజలకు మంచి చేస్తానని, అధికారంలోకి వచ్చిన వెంటనే బీటీపీ కాలువ పనులు రెండున్నరేళ్ళల్లో పూర్తి చేసి తీరుతానని, సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ప్రతి ఇంటికి కుళాయి వేయించి మంచి నీరు అందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే గ్రామంలో ఇంటి స్థలాలు ఇచ్చి ఇల్లు మంజూరు చేస్తామని భరోసా ఇచ్చారు. ఉన్న సమస్యలు పరిష్కరించి అన్ని రకాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. అందుకు మే 13న ప్రతి ఒక్కరు సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను మంచి మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు, బ్రహ్మసముద్రం మండల సీనియర్ తెలుగుదేశం పార్టీ, నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

## గుంతకల్లుపై పట్టు సాధించని గుమ్మనూరు...

మొదటి పేజీ తరువాయి



తయారయింది. పోలింగ్ డే సమీపిస్తున్న క్రమంలో డబ్బు పంపిణీ విషయంలో కూడా గుమ్మనూరు స్థాని క నాయకులు కార్యకర్తలను పక్క నపెట్టి అనుమానపు చూపులతో వ్యవహరిస్తున్నా రని వాపోతున్నారు. ఇతర ప్రాంతాల నుండి డబ్బులు పంచేందుకు 400 మందితో కూడిన బృందాన్ని తీసుకురానున్నట్లు తెలిసిం ది. ఇప్పటికే ఎన్నికల ప్రచారంలో గుమ్మనూరు జయరాంకు ప్రజల నుంచి ఆదరణ పక్కన పెడితే.. టిడిపిలోని వర్గ విభేదాలు పెద్ద తలనొప్పిగా మారాయి. తెలుగు తమ్ముళ్లనే లైట్ గా తీసుకోవడంతో ఇక కూటమి నేతలు గుమ్మనూరు వైపు చుట్టపు చూపుగా చూస్తు న్నారే తప్ప.. జయరాం విజయ అవకాశాలను మెరుగుపరిచేందుకు పెద్దగా శ్రమించడం లేదు. కేవలం గుమ్మనూరు డివైడ్ అండ్ రూల్ స్ట్రాటజీ ఆయన పుట్టి ముంచడంతోపాటు గుంతకల్లు నియోజకవర్గంలో టిడిపిని మరింత ఇబ్బందులకు గురిచేసే విధంగా ఉందన్న ఆవేదన ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు కరుడుగట్టిన అభిమానుల్లో కనిపిస్తోంది. ఇప్పటికైనా గుమ్మ నూరులో మార్పు రాకపోతే.. ఆ తర్వాత మారినా ప్రయోజనం లేదన్నది తెలుగు తమ్ముళ్ల అభిమతం.

## పల్లె గెలుపు కోసం వినూత్న ప్రచారం



**బుక్కపట్నం మేజర్ న్యూస్** బుక్కపట్నం మండల కేంద్రంలో పుట్టపర్తి నియోజకవర్గం ఎన్డీఏ తెలుగుదేశం అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి గెలుపు కోసం వినూత్న ప్రచారాన్ని దేవిశెట్టి రామాంజనేయులు తన ద్విచక్ర వాహనంపై తెలుగుదేశం జెండా , జనసేన జెండాతో వింపు అయినా పాటలతో ప్రచారం చేస్తున్నా రు. దేవిశెట్టి రామాంజనేయులు మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్ర బాబు నాయుడు పుట్టపర్తి నియోజకవర్గంలో పల్లె సింధూర రెడ్డి గెలుపు కోసం అహర్నిశలు కష్టపడుతూ తనవంతుగా ప్రచారం చేస్తూ తెలుగుదేశం వైపు ఆకర్షితులు కావాలని ద్విచక్ర వాహనంపై ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.

## కదిరి ఎన్నికల అధికారి, డిఎస్పీపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశా..

**- వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్ర భాస్కర్ రెడ్డి**



కదిరి, మేజర్ న్యూస్: కదిరి నియోజకవర్గ ఎన్నికల అధికారి వంశీ కృష్ణ, కదిరి డిఎస్పి శ్రీలత లపై పోస్టల్ బ్యాలెట్ ఎన్నికల పోలింగ్ కేంద్రం వద్ద పక్షపాత ధోరణి చూపడంపై రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసినట్లు వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్ర భాస్కర్ రెడ్డి తెలిపారు. బుధవారం పట్టణంలోని ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వజ్రభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ కదిరి పట్టణం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో మంగళవారం ఉద్యో గుల పోస్టల్ బ్యాలెట్ ఎన్నికలు జరుగుతు న్నాయని, జనరల్ ఏజెంట్ గా తాను ఉన్నట్లు తెలిపారు. అయితే ఉదయం నుంచి సాయంత్రం వరకు పోలింగ్ పరిశీ లించడం తన విధి అని, ఎన్నికల అధికారి వంశీకృష్ణ తన వద్దకు వచ్చి మీరు జనరల్ ఏజెంట్‌గా ఉంటే ఇక్కడ ఉండవద్దని, కేంద్రంలోకి రా వద్దని చెప్పి పంపడం జరిగిం దన్నారు. ఆ వెంటనే డీఎస్పీ, పోలీసుల సైతం తన వద్దకు చేరు కొని తనను వారు మాట్లాడిన తీరు బాధ కలిగించిందన్నారు. బుధవారం కూడా పోలింగ్ కేంద్రం వద్దకు రావద్దని గట్టిగా హెచ్చ రించారని, శాంతిభ ద్రతలకు విఘాతం కలగకుండా ఉండాలన్న ఉద్దేశంతో తాను పోలింగ్ కేంద్రానికి వెళ్లలేదన్నారు. టిడిపి ఏజెంట్లు నాయకులకు ఎన్నికల కేంద్రాల వద్దకు పోయిన వారిని మాట్లాడడం లేదని, కేవలం పక్షపాత ధోరణితో అవలంబి స్తూ తన పట్ల అధి కారులు వ్యవహరిం చారని ఆరోపించారు. పట్టణ ఎస్ఐ బాబ్జాన్ సైతం తాను డీఎస్పీ హిట్ లిస్టులో ఉన్నానని, డీఎస్పీ చెబితే వెంటనే చర్యలు చేపడతామని ఆయన సైతం హెచ్చరించినట్లు వజ్ర భాస్కర్ రెడ్డి వాపోయారు. తనకు జరిగిన అవమానం అధికారుల వ్యవ హరించిన తీరుపై రాష్ట్ర ఎన్నికల కమిషన్కు ఫిర్యాదు చేసినట్లు వజ్ర భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు.

## చంద్రబాబుతోనే బంగారు భవిష్యత్తు సాధ్యం

**- కందికుంటను అత్యధిక మెజార్టీతో గెలిపించండి**

**- బ్యాలెట్ నమూనా పత్రాలతో టిడిపి నాయకుల ప్రచారం**



గాండ్లపెంట, మేజర్ న్యూస్ : మీ బంగారు భవి ష్య త్తు కోసం ఎన్డీఏ కూటమిని గెలిపిం చాలని తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. బుధవారం గాం డ్లపెంట పంచాయతీలోని నాయ నవారిపల్లి, కోట్లపల్లి, వద్దిరెడ్డిపల్లి పోతవాండ్లపల్లి గ్రామాలలో మాజీ సింగిల్ విండో అధ్యక్షులు అప్పి రెడ్డి వెంకట్రామిరెడ్డి ఆధ్వ ర్యంలో నాయకులు ప్రచారం నిర్వహిం చారు. అలాగే మల మీదపల్లి పంచాయతీ లోని పత్రవాండ్లపల్లి, సామ చేను బైలు, నల్ల సానివారిపల్లి గ్రామాలలో మండల కన్వీనర్ కొండయ్య ఆధ్వర్యంలో, గొడ్డు వెలగల పంచాయతీ పరిధిలో క్లస్టర్ ఇంచార్జ్ ప్రసాద్ ఆధ్వర్యంలో కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ను గెలి పించాలని కోరుతూ నాయకులు ప్రచారం నిర్వహించడంతోపాటు.. ఓటర్లకు బ్యాలెట్ నమూనా పత్రాల ద్వారా అవగాహన కల్పించారు. అలాగే ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ మేనిఫెస్టో కరపత్రాలు అంద జేశారు. 13న జరిగే పోలింగ్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే కందికుంటను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సంద ర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ భవిష్యత్తులో అగ్రగామిగా అభివృద్ధి చెందాలంటే అనుభ వజ్ఞుడైన చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రి కావాలన్నా భావన ప్రజల్లో ఉంద న్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.

## 150 కుటుంబాలు టిడిపిలో చేరిక

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం రూరల్ మండలం కురుగుంట, రమణ కొట్టాలు నుంచి దాదాపు 150 కుటుంబాలు దండోరా రమణ ఆధ్వర్యంలో బుధవారం టిడిపిలో చేరారు. నగరంలోని పరిటాల సునీతమ్మ క్యాంపు కార్యాలయంలో పరిటాల శ్రీరామ్ సమక్షంలో వారు టిడిపిలో చేరారు. పరిటాల శ్రీరామ్ దండోరా రమణ, అతని అనుచరులకు టిడిపి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. మే 13న జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి కూటమి తరపన రాప్తాడు నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న పరిటాల సునీతమ్మ కు ఓట్లు వేసి ,వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పరిటాల శ్రీరామ్ సూచించారు.



# రైతులకు రెన్యూవల్ కష్టాలు

**- రీ సర్వేతో రాని 1బీలు- తప్పులతో తలలు పట్టుకుంటున్న రైతులు**

**- తహశీల్దార్ కార్యాలయంకు పరుగులు - ఎన్నికల విధుల్లో రెవెన్యూ అధికారులు**



**అనంతపురం, మేజర్ న్యూస్ :** ఖరీఫ్ సీజన్ వచ్చిందంటే చాలు రైతన్నల వెతలు వర్ణనాతీతం. ఒకవైపు బ్యాంకుల్లో పంట రుణాల రెన్యూవల్.. మరోవైపు పంట పెట్టుబడికి రుణాల కోసం రైతుల రోదన దయనీయం. మండలంలోని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకులు, యూనియన్ బ్యాంకు, స్టేట్ బ్యాంక్‌లో రైతులు పంట రుణాలు తీసుకున్నారు. ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకుల్లో రైతుల నుంచి వడ్డీ మాత్రమే కట్టించుకొని పంట రుణాలను రెన్యూవల్ చేస్తున్నారు. అయితే యూనియన్, స్టేట్ బ్యాంకులలో రైతులతో పంట రుణం మొత్తం వడ్డీతో చెల్లిస్తేనే కొత్త పంట రుణం మంజూరు చేస్తున్నారు. దీంతో రైతులపై తీవ్రంగా ఆర్థికభారం పడుతోంది. పంట రుణాలు క్రమతప్పకుండా రెన్యూవల్ చేస్తేనే వడ్డీ లేని రుణం వర్తింపు, రాష్ట్ర ప్రభుత్వం అందజేసే రైతు సం క్షేమ ఫలాలు అందు తాయని రైతులు విశ్వసిస్తున్నారు. ఇదే అదునుగా భావించి కొందరు వడ్డీ వ్యాపా రులు ఆయా బ్యాంకుల వద్దనే తిష్ట వేశారు. ఓ పంట రుణం రెన్యూవల్కు కనీసం మూడు రోజులు పడుతుంది. దీంతో పంట రుణం చెల్లించేం దుకు తప్పనిసరి పరిస్థితులలో ఆయా బ్యాంకుల్లో పంట రుణాలు తీసుకున్న రైతులు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తోంది. దీం.తో వడ్డీ వ్యాపారులు మూడు రోజులకే రైతుల నుంచి 30 రోజుల వడ్డీ ముక్కుపిండి వసూలు చేస్తు న్నారు. దీంతో ప్రతి ఏడాది ఖరీఫ్ సీజన్లో పంట రుణాల రెన్యూవల్కు రెండు సార్లు వడ్డీ చెల్లించినట్లవు తోందని రైతులు వాపోతున్నారు. మండలం లోని అన్ని బ్యాంకులు 1బీలపై వీఆర్వోలు, సర్వేయర్లు సంతకాలు పెట్టినా ఒప్పుకొని రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా రెన్యువల్ చేస్తున్నారు. అయితే యూనియన్ బ్యాంకు మాత్రం తహసీల్దార్ సంతకం ఉంటేనే రెన్యువల్ చేయడంపై ఆ బ్యాంకు రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రెవెన్యూ అధికారులు ఎన్నికల విధుల్లో ఉం డడంతో అందుబాటులో లేకుండా పోయారు. అధికారుల కోసం రైత న్నలు తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు.

## కంచిసముద్రంలో వసుంధర దేవి ఎన్నికల ప్రచారం




లేపాక్షి మేజర్ న్యూస్: ఎన్డీఏ కూటమి హిందూపురం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి నందమూరి బాలకృష్ణ సతీమణి నందమూరి వసుంధర బుధవారం మండల పరిధిలోని కంచి సముద్రం గ్రామపంచాయతీ మద్దిపి, బసవన్నపల్లి,బయన్నపల్లి,మామిడి మాకులపల్లి గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ప్రజలు బ్రహ్మరథం పట్టారు , పూలమాలలతో కుల వృక్షాలతో ఘనస్వాగతం పలికారు. ఈ సం దర్భంగా ఆమె మాట్లాడుతూ హిందూ పురం నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నందమూరి బాలకృష్ణకు అవకాశం ఇస్తే హిందూపురాన్ని మరింత అభివృద్ధి పరుస్తారని నందమూరి వసుంధర దేవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ గౌడ్ ,బయన్నపల్లి రవి ,మామిడి మాకులపల్లి లక్ష్మీనారాయణ, తిప్పారెడ్డి, భీమన్న, శ్రీరామ్ రెడ్డి, నాగరాజు, మద్దిపి అంజి ,నరేష్ లతోపాటు వందలాదిగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సత్య కుమార్ గెలుపు ఖాయం కావడంతోనే నిరాధార ఆరోపణలు

**- సత్య కుమార్‌కు ధర్మవరం నియోజకవర్గ ప్రజల నుంచి విశేష ఆదరణ - బిజెపి నాయకుడు పిల్లేటి లోకేష్ కుమార్**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ధర్మవరం బిజెపి, జనసేన, టిడిపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి సత్య కుమార్‌కు ఎన్నికల ప్రచారంలో వస్తున్న ప్రజా ఆదరణను చూసి ఓర్వలేక, సత్య కుమార్ గెలుపు ఖాయం కావడంతో, అతని గెలుపును ఎలాగైనా అడ్డుకోవాలనే కుట్రలో భాగంగానే నెల్లూరుకు చెందిన భాస్కర్ నాయుడు తో సత్య కుమార్ పై కొందరు నిరాధారణమైన ఆరోపణలు చేయించారని బిజెపి నాయకులు పిల్లేటి లోకేష్ కుమార్ విమర్శించారు. బుధవారం నగరంలోని స్థానిక ప్రెస్ క్లబ్లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వెంకయ్య నాయుడు బావమరిదిని అని చెప్పుకుని భాస్కర్‌నాయుడు అనే వ్యక్తి ఇటివల అనంతపురము ప్రెస్‌మీట్‌లో సత్యకుమార్‌పై ఎలాంటి ఆధారాలు లేకుండా విమర్శలు చేయడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. సత్యకుమార్ అసలు బీసీ కాదని, ఓసి అని కుల సర్టిఫికెట్‌ను మీడియాకి చూపించి భాస్కర్‌నాయుడు మాట్లాడార న్నారు. సత్యకుమార్ ఎక్కడ తాను బీసీ యాదవ్‌ను అని ఓట్లు వేయాల ని ప్రజలను అడగలేదని, బిజెపి, ధర్మవరం ఎమ్మెల్యే టికెట్ ఇచ్చిం దని, నన్ను గెలిపిస్తే నియోజకవర్గాన్ని గత ఎన్నడు లేని విధంగా అభివృద్ధి చేసి చూపిస్తానని... ఓట్లు వేయాల ని అడుగుతున్నారన్నారు. వెంకయ్య నాయు డుకు భాస్కర్ నాయుడు సొంత బావమరిదే అయితే అనంతపురములో ప్రెస్‌మీట్ పెట్టిన రోజే వెంకయ్య నాయుడు ఇంటిలో ఓ ఫం క్షన్ జరిగిందని, ఎందుకు హాజరు కాలేదని భాస్కర్‌నాయుడును సూటిగా ప్రశ్నించారు. సత్యకుమార్ ఏనాడు తనకు మోదీ, అమిత్ షాలు చాలా క్లోజ్ అని చెప్పి ఎవరిని మోసం చేయలేదని, ఇటివల ధర్మవరం ఎన్నికల ప్రచార సభకు అమిత్‌షానే వచ్చి సత్యకుమర్ నా శ్రయోభిలాషి అని, అతన్ని ధర్మవరం ప్రజలు గెలిపించాలని పిలుపునిచ్చారని గుర్తు చేశారు. భాస్కర్ నాయుడుపై నెల్లూరులో పలువురితో డబ్బులు తీసుకుని మోసం చేశాడని అభియోగాలు ఉన్నాయని, అతన్ని వెంకయ్య నాయుడు ఇంట్లోకి రానివ్వడని లోకేష్ కుమర్ ఆరోపించారు. మరోసారి ఇలాంటి ఆధారాలేని ఆరోపణలు సత్యకుమార్‌పై చేస్తే సహించమని భాస్కర్ నాయుడుకు ఆయన హెచ్చరించారు.

### ఎమ్మెల్యే తోపు సోదరులు

# సూట్ కేసులు సిద్ధం చేసుకున్నారు

**-జూన్ 4వ తేదిన వారు నియోజకవర్గం ఖాళీ చేస్తారు**

**-ప్రకాష్ రెడ్డి నువ్వు తొడ కొట్టి రెచ్చగొడుతున్నావ్**

**-నేను మనుమడు చేత తొడ కొట్టిస్తా**

**-ప్రకాష్ రెడ్డిపై విరుచుకుపడిన మాజీ మంత్రి పరిటాల సునీత**

**-నీ అరాచకాన్ని కాలి కింద వేసి తొక్కుతాం ప్రకాష్.. పరిటాల శ్రీరామ్**

**-అవినీతి పరులు, దౌర్జన్యపరులకు బుద్ధి చెప్పండి.. పార్థసారథి**



**చెన్నేకొత్తపల్లి,మేజర్ న్యూస్** పరిటాల కుటుంబంపై ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతూ తొడ కొడుతున్నావ్ ప్రకాష్ రెడ్డి నువ్వు ఎక్కువ మాట్లాడితే నా మనవడు చేత తొడ కొట్టిస్తా.. అంటూ మాజీ మంత్రి పరిటాల సునీత హెచ్చరించారు. భారీ జన సందోహం, పూల వర్షం మధ్య పరిటాల సునీత ఎన్నికల ప్రచారం సాగింది. ప్రచారంలో భాగంగా ఆమె చెన్నేకొత్తపల్లి మండలం మేడాపురం, రాప్తాడు మండలం భోగినేపల్లి, పాలచర్ల, గంగులకుంట, రాప్తాడు గ్రామాల్లో పర్యటించారు. గ్రామాల్లో ప్రజల నుంచి అనూహ్య స్పందన కనిపించిందన్నారు. నియోజకవర్గకేంద్రం రాప్తాడులో జరిగిన రోడ్ షోలో ఎంపీ అభ్యర్థి పార్థసారథి, ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ పాల్గొన్నారు. గ్రామంలో కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి.. సునీతపై పూల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ రాప్తాడు నియోజకవర్గంలో నేను ఒక మహిళగా ఉండి కూడా 5వేల కోట్లతో అభివృద్ధి చేశానని.. మరి నువ్వు ఏం చేశావని ఆమె నిలదీశారు. నిత్యం గొప్పలు చెప్పుకునే నువ్వు రాప్తాడు మండల కేంద్రంలో ఎందుకు ఇళ్ల పట్టాలు ఇవ్వలేదన్నారు. టీడీపీ హయాంలో మంజూరైన బ్రిడ్జిలు, రోడ్లు వేయలేని చేతగాని దద్దమ్మ అని విమర్శలు గుప్పించారు. ముందు నీ సొంత గ్రామానికి రోడ్లు వేయించుకో అంటూ చురకలంటించారు. ఎవరైనా తలకు గుండు కొడితే.. ప్రకాష్ రెడ్డి మాత్రం కొండలకు గుండు కొట్టారన్నారు. ఉన్న జాకీ పరిశ్రమను కూడా కమీషన్లు ఇవ్వలేదని వెళ్లగొట్టారన్నారు. నువ్వు ఆవేశంగా రెచ్చగొట్టే దాని మీద ఉన్న శ్రద్ధ.. పేరూరు డ్యాంకి నీళ్లు తెప్పించడంలో చూపించి ఉంటే రైతులకు నీరు వచ్చి ఉండేదన్నారు. నువ్వు నీ సోదరలు చేయని అరాచకాలు లేవని.. వందల కోట్లు అక్రమంగా సంపాదించకున్నారని ఆరోపించారు. చివరకు పేదల బియ్యాన్ని కూడా అక్రమంగా అమ్ముకుని సొమ్ము చేసుకున్నారని విమర్శలు చేశారు. నువ్వు ఆవేశంతో ఊగిపోతూ.. పరిటాల కుటుంబం పై ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నావని.. నువ్వు ఇలాగే మాట్లాడితే నా మనవడితో తొడ కొట్టిస్తానంటూ ఆమె సమాధానం ఇచ్చారు. ఇప్పటికే ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డికి ఓటమి అర్థమైందని.. జూన్ 4 తర్వాత నియోజకవర్గం ఖాళీ చేసేందుకు సూట్ కేసులు కూడా సిద్ధం చేసుకున్నారన్నారు.

**-అభివృద్ధి చేయడం.. నీ అరాచకవాదాన్ని తొక్కడమే మా లక్ష్యం.. పరిటాల శ్రీరామ్**

రాప్తాడులో జరిగిన రోడ్ షోలో ధర్మవరం ఇన్ ఛార్జ్ పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ రాప్తాడులో మా లక్ష్యాలు రెండేనని.. ఒక్కటి నియోజకవర్గ అభివృద్ధి.. రెండవది ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి అరాచకాన్ని కాలి కింద వేసి తొక్కడమేనన్నారు. నేను ధర్మవరం వెళ్లానని చాలా బాధపడుతున్నట్టున్నాడని.. ఏం బాధపడవద్దని.. మళ్లీ రాప్తాడుకు వచ్చానని చురకలంటించారు. సరిగ్గా నాలుగు రోజులే నీకు ఎమ్మెల్యే పదవి.. బాగా అనుభవించు.. మళ్లీ ఇక ఆ పదవి నీకుండదని హెచ్చరించారు. . ఎవరైనా అభివృద్ధి పనుల్లో ఫ్రాడ్ చేస్తారని.. కానీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి చెప్పే మాటల్లో కూడా ఫ్రాడ్ ఉంటుందన్నారు. పేద కార్మికులకు ఇచ్చిన ఆటో నగర్ లో భూములు కాజేసే పరిస్థితికి వచ్చాడన్నారు. టమోటా మండీలు తీసుకొస్తామని చెబుతున్న ఎమ్మెల్యే.. ముందు ఉన్న వాటిల్లో కమీషన్లు తీసుకోవడం మానేయాలన్నారు.

**అవినీతిపరులకు, దౌర్జన్యపరులకు బుద్ధి చెప్పండి- పార్థసారథి**

రాప్తాడు నియోజకవర్గంలో అభివృద్ధి చేసిన పరిటాల సునీతను కాదని.. ప్రకాష్ రెడ్డిని గెలిపించారని.. దానికి ఆయన ఏం చేశారని.. హిందూపురం ఎంపీ అభ్యర్థి పార్థసారథి ప్రశ్నించారు. ఈ ఐదేళ్లలో వారు చేయని దౌర్జన్యాలు, అరాచకాలు లేవన్నారు. అందుకే మీరంతా నన్ను, పరిటాల సునీతను గెలిపించాలన్నారు. రాప్తాడు నుంచి ఎమ్మెల్యే సోదరులు తరిమికొట్టిన పరిశ్రమలను మళ్లీ తీసుకొచ్చి అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## జన చైతన్య నగర్‌లో జనసేన ప్రచారం..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయ సాధన కోసం అనంతపురం పార్లమెంట్ కూటమి అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ, సింగనమల నియోజకవర్గం కూటమి అభ్యర్థి బండారు శ్రావణి లను గెలిపించాలని జనసేన సింగనమల నియోజకవర్గం ఇన్చార్జి సాకే మురళీకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వరయ్య, జిల్లా కార్యదర్శి చొప్ప చంద్ర, జిల్లా సహాయ కార్యదర్శి పురుషోత్తం రెడ్డి, దేవరకొండ జయమ్మ, దివే కృష్ణమూర్తి, మండల కన్వీనర్ ఎర్రి స్వామి లు బుక్కరాయసముద్రం మండలం జన చైతన్య నగర్ ఎల్బీనగర్ రామ్ రెడ్డి కాలనీలో బుధవారం విస్తృత ప్రచారం నిర్వహించారు..

## 6వ డివిజన్లో జనసేన టిడిపి విస్తృత ప్రచారం



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాలను శిరసా వహిస్తూ... జనసేన జిల్లా అధ్యక్షులు అర్బన్ ఇంచార్జ్ టీసీ.వరుణ్ సూచనలతో అనంతపురము నగరంలో బుధవారం ఉదయం 6వ డివిజన్ లో నీరుగంటి వీధి, ఎన్టీఆర్ కాలనీ లో టిడిపి, జనసేన నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. అనంతపురము అర్బన్ కూటమి అభ్యర్థి దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ కు జనసేన జిల్లా సహాయ కార్యదర్శి అవుకు విజయకుమార్ శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. జై జనసేన జై టిడిపి నినాదాలతో హోరెత్తించారు. కూటమి అభ్యర్థులకు ఓటు వేయాలని తెలిపారు. కార్యక్రమంలో నగర ప్రధాన కార్యదర్శిలు మేదర వెంకటేష్, వీరమహిళలు దాసరి సరిత, మంజుల నాయకులు పవనిజం రాజు, విజయ్ రాయల్, అదేవిధంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, తెలుగు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

**కదిరి రూరల్, మేజర్ న్యూస్ :** కదిరి రూరల్ మండలంలోని జవకల గ్రామా నికి చెందిన రామయ్య కుమారుడు నాగ భూషణం గ్రామస్తుల చేతిలో ఇటీవల దారుణ హత్యకు గుర య్యారు. బుధవారం గ్రామానికి మాల మహానాడు విజిలెన్స్ కమిటీ మానిటరింగ్ సభ్యులు చెరుకూరి గంగులయ్య, శ్రీనివాసులు, సత్య సాయి జిల్లా మాల మహానాడు అధ్యక్షులు శంకర, రాష్ట్ర కమిటీ సభ్యులు కొప్పుల రామచంద్ర, జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు పి..గోపాల్, జిల్లా మానిటరింగ్ జిల్లా కమిటీ సభ్యులు నర సింహమూర్తి, దళిత మహానాడు రాష్ట్ర కమిటీ సభ్యులు ఇండ్ల వెంకటరమణ, జిల్లా ఉపాధ్యక్షులు పి. రామచంద్ర, నాయ కులు ఏ.చిన్నప్ప బాలముని, రవి తదితరులు కుటుంబ సభ్యు లను కుటుంబ సభ్యు లను పరామర్శించారు. ఈ సందర్భంగా మాల మహానాడు కమి టీ సభ్యులతో మృతు ల తండ్రి రామయ్య, అక్కబావ చంద్రకళ, రమణ కన్నీటి పర్యం తమ వుతు జరిగిన విషయా న్ని వారికి విన్నవించారు. ఉద్య మం చేపడతా మని నాయకులు కుటుంబా నికి భరోసా ఇచ్చారు. దీనిపై ఈనెల 16న డీఎస్పీ సైతం మరో సారి విన్నవిస్తామని పేర్కొ న్నారు. బాధిత కుటుంబానికి మాల మహానాడు కమిటీ ఎప్పుడూ అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు.

## ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం

**-సూపర్ సిక్స్ పథకాలతో విస్తృత ప్రచారం...**



**రామగిరి మేజర్ న్యూస్:** చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలతో తెలుగుదేశం పార్టీ శ్రేణులు విస్తృత ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రజలతో మమేకమై మేనిఫెస్టోలో పొందుపరిచిన పథకాలు ప్రజలకు కలిగే లబ్ధిని గూర్చి వివరిస్తున్నారు. బుధవారం రామగిరి లో ప్రచార కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తే మహిళలకు అన్ని రకాలుగా సహకారం అందిస్తారని వారికి ఈ సందర్భంగా తెలియజేశారు. అలాగే మహిళలు ఆర్థికంగా బలపడితే ఆ కుటుంబం ఆర్థిక స్థిరత్వం దిశగా సాగుతుంది మహిళలు ఆ వైపుగా సాధించేందుకు చేయూత అవసరమవుతుంది ఆ చేయూతను తెలుగుదేశం ప్రభుత్వం అందిస్తుందని వారి సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు ఎస్ ఆంజనేయులు, గుర్రం శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు పేపర్ శ్రీనివాసులు, టి ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్ , పూజారి అక్కులప్ప సురేష్, గంగిరెడ్డి ,నాగభూషణ, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా ప్రచారంలో తెలుగుదేశం నాయకులు




**లేపాక్షి మేజర్ న్యూస్:–** మండల పరిధిలోని పులమతి గ్రామపంచాయతీ తిలక్ నగర్, సలామత్ నగర్, డ్రైవర్ కాలనీ ,ఇందిరమ్మ కాలనీ లలో బుధవారం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మారుతి ప్రసాద్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ,కార్యకర్తలతో ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల కరపత్రాన్ని ఇంటింటా పంచిపెడుతూ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు పదవీ బాధ్యతలు చేపట్టితే అమలయ్యే సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్లు పెంచడం తోపాటు పలు సంక్షేమ పథకాలను అర్హులందరికీ అమలు చేయడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అశ్వర్థ నారాయణ, రవీంద్ర కుమార్ , శివానంద, అశ్వ తప్ప, ఫయాజ్ ,నరసప్ప, గోవిందప్ప తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాధికారం

# రెండు కులాల చేతుల్లోనే..

**వీళ్లే సమాజాన్ని అన్ని విధాలుగా దోచుకుంటున్నారు.**

**మే 26న రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం సదస్సు...**

**రాజ్యంగ పరిరక్షణ సమితి అధ్యక్షుడు పోతుల నాగరాజు**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ లో రాజ్యాధికారం ఆ రెండు కులాల వారి చేతుల్లోనే మారుతూ, బిసి ఎస్సీ ఎస్టీ మైనారిటీలను కేవలం ఓట్ల కోసమే వాడుకుంటున్నారని రాజ్యాంగ పరిరక్షణ సమితి అధ్యక్షుడు పోతుల నాగరాజు ఆవేదన వ్యక్తం చేశారు. బుదవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ఉన్న బడుగు, బలహీన వర్గాలకు చెందిన న్యాయవాదులు, డాక్టర్లు, ఇంజనీర్లు, ఉద్యోగులు, ఇతర ప్రొఫెషనల్ తో రాజ్యాంగము మనకు కల్పించిన హక్కులను కాపాడుకోలేమా అనే ఆవేదన తో ఈనెల 26న ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సదస్సు రాజ్యాంగ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో జరుగుతుంది అని అన్నారు. ముక్యంగా తెలుగు రాష్ట్రాల్లో జరుగుతున్న రాజకీయ అణచివేత, సామాజిక దోపిడీ, విద్య, వైద్యం వ్యాపారం వలన సమాజానికి జరుగుతున్న నష్టం, ప్రకృతి వనరుల దోపిడీ, ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయకుండా నిరుద్యోగులకు చేస్తున్న మోసాలు, చేతి వృత్తిని, కుల వృత్తులను ఈ ప్రభుత్వాలు ఏ విధంగా నాశనం చేస్తున్నాయి, ఇలా అనేక అంశాలపై చర్చించి తెలుగు రాష్ట్రాల లో అధికారాన్ని రెండు కులాల చేతిలో ఏవిధంగా మార్పిడి జరుగుతుంది, దీని వల్ల బీసీలకు, మైనారిటీలకు, దళితులకు, గిరిజనుల కు జరుగుతున్న నష్టం గురించి చర్చించడం జరుగుతుంది అని అన్నారు. అంతేకాకుండా ఆర్థికంగా వెనుకబడిన ఇతర వర్గాలకు జరుగుతున్న నష్టం, కష్టాల పై ఒక ఐక్య కార్యాచరణ చేపట్టాలని ఈ సదస్సు నిర్వహించడానికి నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు తెలుగు రాష్ట్రాలలోని మేధావులు, విద్యావంతులు, ఉద్యోగులు, రాజకీయ, వ్యాపార ప్రతినిధులు పాల్గొని జయప్రదము చేయాలని రాజ్యాంగ పరిరక్షణ సమితి అధ్యక్షుడు పోతుల నాగరాజు తెలిపారు.

# అభివృద్ధి కోసం టిడిపికి పట్టం కట్టాలి ..

నల్లచెరువు, మేజర్ న్యూస్ : రాష్ట్ర అభివృద్ధి కోసం ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి టిడిపికి పట్టం కట్టాలని ఓటర్లను కోరారు. టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ గెలుపు కోసం బుధవారం మండలంలోని తలంమర్లవాండ్లపల్లి తెలుగు యువత నాయకులు కిరణ్ నాయుడు ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచార కార్యక్రమం నిర్వహిస్తూ ఓటు వేసి కందికుంటను గెలిపించాలని ఓటర్ల ను కోరారు. ప్రతి ఇంటికి తిరుగుతూ సూపర్ సిక్స్ పథ కాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ప్రకటిం చిన సూపర్ సిక్స్ పథకాలను గురించి ప్రజలకు వివరిస్తూ రైతులుకు అన్నదాతకు సుఖీభవ పథకం ద్వారా పెట్టుబడి సాయం విద్యా వైద్య ఉద్యోగులకు తోడ్పాటు ప్రోత్సాహం పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# విగ్రహ ప్రతిమల ఏర్పాటుకు విరాళం



నల్ల చెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కమ్మవారిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ గంగమ్మ తల్లి అమ్మవారి ఆలయంలో నూతన గంగమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిమల ఏర్పాటుకై టీడీపీ మాజీ మండల కన్వీనర్ దాదెం శివారెడ్డి సూచన మేరకు ఆయన కుమారు లు దాదెం భయపరెడ్డి, మధు రెడ్డిలు బుధవారం రూ. 35000 విరాళం అందించగా.. ఆ మొత్తాన్ని శివారెడ్డి ఆలయ కమిటీ సభ్యులకు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో సింగల్ విండో మాజీ అధ్యక్షులు ఎద్దుల అంజన్నప్ప, దాదెం రాజశేఖరరెడ్డి, మొలక దామోదర్ రెడ్డి, మల్లి రెడ్డి, నరేంద్ర రావు లతో పాటు గ్రామ స్తులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

# దుష్ట పాలనకు చరమగీతం పాడండి

## – ప్రచార కార్యక్రమంలో కందికుంట యశోద దేవి



కదిరి, మేజర్ న్యూస్ : వైసిపి దుష్ట పాలనకు చమర గీతం పాడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ సతీమణి కందికుంట యశోద దేవి పిలుపు నిచ్చారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణం లోని 6, 8 వ వార్డుల పరిధిలో ఇంటింటికి వెళ్లి టిడిపి మేనిఫె స్టోను, బ్యాలెట్ నమూ నా పత్రాలను అందజేస్తూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి కందికుంట వెంకట ప్రసాద్ అత్య ధిక మెజార్టీతో గెలిపిం చాలని ఓటర్ల ను కోరారు. వైసిపి ఐదేళ్ల పాలనలో ప్రజలు పడిన ఇబ్బందులు అన్ని ఇన్ని కావని వాపోయారు. పన్నులు ఎలా పెడ పెంపుతో సామాన్య ప్రజలు, మధ్య తరగతి ప్రజలు బ్రతకడమే కష్టంగా మారిందని వాపో యారు. టిడిపి ప్రభుత్వం అధికారం లోకి రాగానే సూపర్ సిక్స్ హామీలతో ప్రతి కుటుంబానికి లబ్ధి చేపడుతుందని ప్రజల కు వివరించారు. అం దు కోసం ఈనెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల లో సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా గెలిపించుకోవడం, అలాగే కదిరి ఎమ్మెల్యేగా కందికుంట వెంకటప్రసాద్ను గెలిపించుకోవడానికి మనమంతా సంసి ద్ధులమై ఉండి ఓటు వేయాల్సిన ఆవశ్యకత ఉందని తెలియ జేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, మహిళా నాయకు రాళ్లు పాల్గొన్నారు.

# గుల్జార్ పేటలో జనసేన జయరామిరెడ్డి ప్రచారం..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జనసేన టిడిపి బిజెపి కూటమి అభ్యర్థులు దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, అంబిక లక్ష్మి నారాయణ లను గెలిపించాలని టిడిపి జనసేన నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. అందులో భాగంగా బుధవారం జనసేన జిల్లా ఉపాధ్యక్షులు జయరాం రెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థి తమ్ముడు తో కలిసి గుల్జార్ పేట్ లో ఇంటింటికి వెళ్లి పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు, చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలను వివరించి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో టిడిపి జనసేన బిజెపి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# సంక్షేమం కొనసాగాలంటే మళ్ళీ జగనన్న ముఖ్యమంత్రి కావాలి

## – మాజీ ఎమ్మెల్యే కడపల మోహన్ రెడ్డి



నల్లచెరువు, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో ఇదే సంక్షేమం కొనసాగా లంటే జగన్మోహన్ రెడ్డి నీ రెండోసారి ముఖ్య మంత్రిగా గెలిపించాలని వైయస్ఆర్సీపీ సీనియర్ నేత మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కడపల మోహన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని మండల పరిధిలోని ఓరు వాయి పంచాయ తీలోనీ మారిశెట్టిపల్లి, చెరువు వాండ్లపల్లి, కుమ్మర వాండ్లపల్లి, సానేవారిపల్లి, గుట్టమీద పల్లి, బోడినేపల్లి, పల్లెవాం డ్లపల్లిలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కడపల మోహన్ రెడ్డి తో పాటు మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషా, లీగల్ సేల్ జోనల్ ఇంచార్జ్ లింగాల లోకేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఇంటింటికి తిరుగుతూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైయస్సార్సీపి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ అహ్మద్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న అందించిన సంక్షేమ పథకాలతో పేదల గుం డెల్లో నిలిచి పోయా రని ఈ ఎన్నికల్లో 175 స్థానాలలో వైఎస్ఆర్సిపి అభ్యర్థులు విజయం సాధించడం ఖాయం అన్నారు. ప్రతి పక్ష పార్టీలో ప్రజా సంక్షేమం పక్కన పెట్టి పొత్తులు కుల సమీకరణలపై ఆధారపడి రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శాంతమ్మ, ఎమ్మెల్యే పార్టీగా పోటీ చేస్తున్న మక్బూల్ అహ్మద్లను ఫ్యాను గుర్తుకు మీ అమూల్యమైన ఓట్లను వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్య క్రమంలో మండల కన్వీనర్ బట్టి హైదరవలి , రాష్ట్ర పాల ఏకీల కార్పొరేషన్ డైరెక్టర్ దశరథ రామయ్య నాయుడు, అగ్రో సలహా కమిటీ చైర్మన్ తాటిచర్ల ముస్తఫా, రోటరీ మౌలాలి, జిల్లా వ్యవసాయ సలహా సంఘం కమిటీ నాయకుడు శ్రీధర్ రెడ్డి, మైనార్టీ నాయకులు భావఖాన్, నజీర్, సర్పంచు హైటెక్ రమణ, ఎంపీటీసీ లు భాస్కర రెడ్డి, సుమియా రఫీ, లక్ష్మీ రామాంజి, పాస్టర్ జాషువా నాయక్ , సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మిరెడ్డి హరి సుధాకర్ రెడ్డి, శ్రీకంఠరెడ్డి, నరసింహారెడ్డి, ఆనంద్ రెడ్డి ,నరసింహా రెడ్డి, అంజినప్ప, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో సూక్ష్మ పరిశీలకుల పాత్ర కీలకం

## – సాధారణ ఎన్నికల పరిశీలకులు అన్భుకుమార్



పుట్టపర్తి మేజర్ న్యూస్: సాధారణ ఎన్నికలు స్వేచ్ఛగా పారదర్శకంగా నిర్వహించడంలో సూక్ష్మ పరిశీలకుల పాత్ర కీలకమని ఎన్నికల సాధారణ పరిశీలకుడు అనుభూక్ కుమార్ తెలిపారు. బుధవారం ఉదయం పుట్టపర్తి లోని సాయి ఆరామంలో సూక్ష్మ పరిశీలకులకు ఒకరోజు ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, డిఆర్ఓ కొండయ్య, మాస్టర్ ట్రైనర్ కదిరి డివీల్ డిఓ సూర్యనారాయణ, ఎలక్షన్ డి.టి.మైనుద్దీన్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ ఓటింగ్ రోజున ఆయా పోలింగ్ కేంద్రాలలో ఓటింగ్ రహస్యంగా ప్రశాంతంగా జరగాలని, ఓటరు మినహా పోలింగ్ కేంద్రాలలోకి ఎవరినీ అనుమతించరాదని స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రాల్లో ర్యాంప్, త్రాగునీరు, విద్యుత్తు తదితర సదుపాయాలు, ఈవీఎం, వివి ప్యాట్స్ పోలింగ్ ఏజెంట్ల నియామకం నిర్వహణను జాగ్రత్తగా పరిశీలించాలని తెలిపారు. మే 12న పోలింగ్ సామాగ్రి పంపిణీ కార్యక్రమం ఉంటుందని, పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్ కాస్టింగ్, వీడియో గ్రాఫ్ చిత్రీకరణ ఉంటుందని, ఎన్నికల పోలింగ్ సరళి కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి పర్యవేక్షణ ఉంటుందని సాధారణ ఎన్నికల పరిశీలకులు వెల్లడించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు మాట్లాడుతూ నేడు జరుగుతున్న ఈ శిక్షణ కార్యక్రమంలో ఎలాంటి అనుమానాలు ఉన్న వెంటనే నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. పోలింగ్ రోజున ఓటింగ్ ప్రక్రియకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అబ్జర్వర్లు అప్రమత్తంగా ఉంటూ తమ విధులను నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. మాక్ పోల్ ను జాగ్రత్తగా చేపట్టాలని, సర్టిఫికెట్ పై ప్రిసైడింగ్ అధికారి పోలింగ్ ఏజెంట్లు మరియు పోలింగ్ అధికారులు కచ్చితంగా సంతకం చేయాలని సూచించారు. ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా ఓటర్లను సరిగ్గా గుర్తించడం, గైర్హాజరు మారిన, చనిపోయిన ఓటరు జాబితా (ఏఎస్డి జాబితా) గుర్తింపు తదితర అంశాలలో జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. అంతకు ముందు మాస్టర్ ట్రైనర్ అబ్జర్వర్ల విధివిధానాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్, ఈవీఎం వివి ప్యాట్స్ లపై డెమో ద్వారా అవగాహన కల్పించారు. అలాగే విధులు నిర్వర్తిస్తున్న మైక్రో అబ్జర్వర్లకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని కల్పించిన నేపథ్యంలో సాధారణ పరిశీలకులు జిల్లా కలెక్టర్ సంయుక్తంగా పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ ఓటింగ్ కేంద్రాన్ని పరిశీలించారు.

# మానేపల్లిలో టిడిపి నాయకులు ఇంటింటా విస్తృత ప్రచారం



**లేపాక్షి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని మానేపల్లి గ్రామంలో తెలుగుదేశం నాయకులు పాపిరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నాడు ఇంటింటా ఎన్నికల ప్రచారం విస్తృతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లే ప్రజలతో ఓటును అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్లమెంట్ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని బాబు వస్తే జాబ్ వస్తుందని ప్రజలు తెలుగుదేశం పార్టీనీ ఆశీర్వదించి హిందూపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా నందమూరి బాలకృష్ణ, అదే విధంగా ఎంపీ అభ్యర్థిగా బికే పార్థసారథిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గ్రామస్థాయిలో టిడిపి బలం పుంజుకుంటుందని ఎవరికి ఎలాంటి కష్టాలు వచ్చిన నేను ముందుండి మీ సమస్యలకు పరిష్కారం చూపిస్తాను అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేసిందని ప్రజలు సుభిక్షంగా ఉండాలంటే మరోసారి రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని అదేవిధంగా హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నారాయణప్ప, మాజీ ఎంపిటిసి రామచంద్ర, తెలుగుదేశం నాయకులు విజయ్ కుమార్, హనుమంత రాయప్ప, నరసింహమూర్తి ,సుధాకర్, కిష్టప్ప ,గౌరీ గాని పల్లి గంగాధరప్ప, హనుమంతు, ఎం వెంకటాపురం సాయి కృష్ణ, శంకరప్ప, టి. గోపాల్, సోమశేఖర్ రెడ్డి, రామంజి లతో పాటు వందలాదిమంది తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంచి చేసిన ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించండి

## – ఎన్నికల ప్రచారంలో బిఎస్ మక్బూల్

కదిరి టౌన్, మేజర్ న్యూస్ : రాష్ట్రంలోని నిరుపే దలకు మంచి చేసిన ప్రభుత్వానికి మద్ద తిచ్చి మరోసారి జగన న్నను సీఎం చేసుకో వాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్ ఓటర్లను కోరారు. బుధవారం పట్టణ పరిధిలోని 34 వార్డులో పార్థసారథి కాలనీ, పిల్లవంక కాలనీలతో పాటు రూరల్ మండల పరిధి లోని పట్నం గ్రామంలో స్థానిక నాయకుల ఆధ్వర్యంలో నిర్వ హించిన గడపగడపకు ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్నం వైయస్సార్ సిపి అభి మానులు ఎమ్మెల్యే అభ్యర్థిని గుర్రంపై ఊరేగించి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఎస్ మక్బూల్ ఓటర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలోని విద్యార్థుల నుండి అవ్వాతాతల వరకూ అన్ని వర్గాల వారికి మంచి చేసిన ప్రభు త్వాన్ని మళ్లీ తెచ్చు కుందామన్నారు. మహిళలు ఆర్థికంగా అభి వృద్ధి చెందడంతో పాటు వారికి 50 శాతం రిజర్వేషన్లు కల్పించి అన్ని రంగాలలో అగ్ర పీఠం వేసిన జగన న్నను గెలిపించాలని పిలుపునిచ్చారు..ఐదు సంవత్సరాలుగా ప్రభు త్వానికి ప్రజలకు మధ్య వారధిలా నిల బడ్డ వాలంటీర్ల సేవలు తిరిగి పొందాలంటే జగనన్న ప్రభుత్వమే ఉండాలన్నారు. 14 సంవత్సరాల అధి కారంలో పేదల కోసం పైసా ఖర్చు పెట్టని ప్రతిపక్ష నాయకుడు, నేడు సంపద సృష్టి, 20



లక్షల ఉద్యోగాలంటూ మరో మోసానికి తెరలేపిన చంద్రబాబు బూటకపు మాటలు నమ్మొద్ద వన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అత్తా చాంద్ బాషా, కౌన్సిలర్ బొబ్బిలి రవి, మాజీ మున్సిపల్ చైర్మన్ బాబ్జాన్, సర్పంచ్ చలపతి నాయక్, మాజీ సర్పంచ్, జిల్లా అగ్రికల్చర్ బోర్డు మెంబర్ సుధీర్ రెడ్డి, స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

## – కూటమిదే అధికారం – తనకల్లులో రోడ్ షోకు విశేష స్పందన – టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్



**తనకల్లు, మేజర్ న్యూస్** : అభివృద్ధిలో వెనుకబ డిపోయిన ఆంధ్ర రాష్ట్ర ప్రగతి కోసం చంద్ర బాబు నాయుడును ముఖ్యమంత్రి చేసు కుందామని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కంది కుంట వెంకటప్రసాద్ అన్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మండల కేంద్రానికి సమీపాన ఉన్న కోటూ రు నుండి తనకల్లు వరకు రోడ్ షో కార్యక్ర మం ద్వారా ప్రచారం చేశారు. ముందుగా గ్రామం లోని ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని బాణాసంచ డప్పులతో డ్యా న్సులతో ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ కు ఘన స్వాగతం పలికారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే చేపట్టే సంక్షేమ కార్య క్రమాలను ప్రజలకు వివరించారు. అనం తరం ఆయన మాట్లా డుతూ ఈనెల 13న సార్వత్రిక ఎన్నికల్లో కదిరి నియోజవర్గం తెలు గుదేశం పార్టీ ఉమ్మ డి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తు.న్న కందికుంట వెంకటప్రసాద్ అయిన తనకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిం చాలని ప్రజలను కోరా రు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారం లోకి రాగానే సూపర్ సిక్స్ పథకాలను ప్రజ లకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఉచిత బస్సు ప్రయా ణం ప్రతి మహిళకు నెలకు 1500 రూపా యలు, మెగా డీఎస్సీ పై మొదటి సంతకం, నిరుద్యోగ యువత కోసం 20 లక్షల ఉద్యో గం ఉపాధి అవకాశా లు కల్పిస్తారని తెలి యజేశారు. యువ తను వైసీపీ ప్రభుత్వం మోసం చేసిందని ఉద్యోగం లేక చదు వుకున్న యువత ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని ఆవే దన వ్యక్తం చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో రాగానే కదిరి నియోజక వర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చి దిద్దుతానన్నాడు. ముఖ్యంగా తనకల్లుకు డిగ్రీ కళాశాల కల్పిం చుటకు కృషి చేస్తాన న్నారు. అంతే కాకుం డా మండలంలో అతిపెద్ద జలాశయ మైనటువంటి సిజి ప్రాజెక్టును హంద్రీనీవా ద్వారా నీరు అందిం చుటకు కృషి చేస్తాన న్నారు. ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీలకు అన్ని విధాల అండగా నిలు స్తానన్నారు. తెలుగు దేశం ప్రభుత్వం అధి కారం చేపట్టిన వెంటనే నిబంధనలతో సంబం ధం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ నెల 13న జరిగే పార్ల మెంట్ అసెంబ్లీ ఎన్ని కల్లో రెండు ఓట్లను తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుపై వేసి ఎంపీ అభ్యర్థి బీకే పార్థసారధిని ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి, మాజీ కన్వీనర్లు రాజారెడ్డి శంకర్ నాయుడు, సీనియర్ నాయకులు ఈశ్వర్ రెడ్డి, బాగేపల్లి చలపతి, కొక్కంటి దినకర్ నాయుడు, మహిళా నాయకు రాలు తోట సరోజమ్మ, నాగేంద్ర ప్రసాద్, పీజీ మల్లికార్జున కావిడి ప్రవీణ్ కుమార్, సోంపాలెం నాగభూ షణ, మిరాశి వేమనారాయణ, శోభారాణి, సర్పంచ్ కాంతమ్మ, ఉత్తన్న నాయక్ శ్రీరాములు నాయక్, వాల్మీకి అశోక్, చెన్న కృష్ణ, వెంకట్ నారాయణ, మాజీ సర్పంచ్ గోవిం దు, బుగిడే చంద్ర, అరటికాయల రవి, మాజీ ఎంపిటిసి రమ ణయ్య, రమణారెడ్డి యువ నాయకులు తోట కిషోర్, ప్రసాద్, మాజీ ఎంపీటీసీ రెడ్డప్ప రెడ్డి, మా భాష దస్తగిరి, మన్నే శంకర్ నాయుడు, గుడిపల్లి రెడ్డప్ప సానే రామాం జులు రెడ్డి, వెంకటేష్, పులి మహేష్, చిన్నప్ప ఓబులేసు, తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్య కర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
మడకశిర టౌన్, మడకశిర రూరల్,
గుడిబండ, అమరాపురం

# ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి రోడ్ షో సక్సెస్..

ఓబులదేవరచెరువు: మేజర్ న్యూస్: ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి బుధవారం ఒడిసిలో చేపట్టిన రోడ్డు షో సూపర్ సక్సెస్ అయింది. ఈనె ల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల, ప్రచారంలో భాగంగా స్థానిక బస్టాండ్‌లో, నాయకులు, కార్యకర్తలు వేలాది సంఖ్యలో హాజరయ్యారు. వారి నిర్దేశించి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి మాట్లాడుతుండగా కేరింతలతో బస్టాండ్ ప్రాంతం వైయస్ జగన్ పాట లతో, డాన్సులు చేస్తూ చిందులు వేశారు. మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి, రెండవసారి అధికారం ఇచ్చి, రాష్ట్ర అభి వృద్ధికి, తోడ్పడాలని ఆయన కోరారు. చంద్రబాబు మాటలకు మోసపోవద్దని, చెప్పిన హామీలను తుంగలో తొక్కే వ్యక్తి ఆయన. ఇచ్చిన హామీలను 100 శాతం నెరవేర్చే వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని, నాయకులకు, కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో, మీ బిడ్డ శ్రీధర్ రెడ్డి ఫ్యాను గుర్తుకు, ఓటు వేసి అఖండ మెజా ర్టీతో గెలిపించాల న్నారు. అనంతరం నాయకులు ఆయనకు గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్లు రాజు నాయుడు, జడ్పిటిసి దామోదర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపిపీ తుమ్మల పర్వీన్ భాను, శామీర్ భాష ఎస్టి సంఘం నాయకులు రమేష్ నాయక్, కోళ్ల కృష్ణారెడ్డి, లక్ష్మిరెడ్డి, గోవర్ధన్ రెడ్డి, కృష్ణారెడ్డి,తో పాటు నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, పాల్గొన్నారు.



# ప్రశాంతంగా ఏపీ ఈసెట్ పరీక్ష..

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్** : జవహర్ లాల్ సాంకేతిక విశ్వవిద్యాల యం అనంతపురం, ఆంధ్ర ప్రదేశ్ ఉన్నత విద్యామండలి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించుచున్న ఏపీ ఈసెట్ -2024 పరీక్ష బుధవారం ఉదయం, మధ్యాహ్నం విజయవంతంగా ముగిసినట్లు ఏపీ ఈసెట్ 2024 చైర్మెన్ ఆచార్య జి. వి.ఆర్.



శ్రీనివాస రావు, కన్వీనర్ ఆచార్య పి.ఆర్. భాను మూర్తి తెలిపారు. మొత్తం రెండు రాష్ట్రాలలో కలిపి 37,767 మంది రిజిష్టర్ చేసుకోగా 36,369 మంది విద్యార్థులు హాజరయ్యారని 96.30 శాతం మంది విద్యార్థులు హాజరయ్యా రని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో మొత్తము 36,330 మంది విద్యార్థులు రిజిష్టర్ చేసుకో గా 35,028 మంది విద్యార్థులు హాజరయ్యారని 96.42 శాతం హాజర య్యారని తెలిపారు. అలాగే తెలంగాణలో 1437 మంది విద్యార్థులు రిజిష్టర్ చేసుకోగా 1341 మంది విద్యార్థులు హాజరయ్యారని, 93.32 శాతం హాజరయ్యా రని తెలిపారు. అనంతపురం జిల్లాలో 2,881 మంది రిజిష్టర్ చేసుకోగా 2,770 మంది విద్యార్థులు హాజరైనారని 96.15 శాతం మంది హాజరైనారని ఏపీ ఈసెట్ -2024 కన్వీనర్ ఆచార్య పి.ఆర్. భాను మూర్తి తెలిపారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పరీక్షను సజావుగా నిర్వహించినట్లు చైర్మెన్ ఆచార్య జి. వి.ఆర్. శ్రీనివాస రావు, కన్వీనర్ ఆచార్య పి.ఆర్. భాను మూర్తి తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస రామానుజం ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ, అనంతలక్ష్మీ ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ, సైన్సు, అనంతపురం కళాశాలలను చైర్మెన్ ఆచార్య జి. వి.ఆర్. శ్రీనివాస రావు, కన్వీనర్ ఆచార్య పి.ఆర్. భాను మూర్తి సందర్శించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల అధికారులకు పలు సూచనలను, సలహాలను ఇచ్చారు. పరీక్షలు నిర్వహణలో నియమ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు.